

ఉడిత్యాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో శుక్రవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పట్టు వస్త్రాలతో ధరించి బోనాలతో ఊరేగింపుగా వచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ వి శరణమయ్య, టి లక్ష్మీనారాయణ ,ఆవుల నరసింహులు, రమేష్ గుప్తా, గ్రామ పెద్దలు వార్డు మెంబర్లు బోనాల పాల్గొన్నారు.

నవతెలంగాణ

నమ్మిన తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

శనివారం | 09 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

బీఎస్పీ మండల అధ్యక్షుడిగా గణేష్

హన్వాడ : మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా గణేష్ ముదిరాజును ఏకగ్రీవంగా ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి కుర్మయ్య ఆధ్వర్యంలో సెక్టర్ అధ్యక్షుడిగా గోపాల్ ముదిరాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రుక్మద్దీన్ జిల్లా సీనియర్ నాయకులు వై కృష్ణయ్య నాయుడు మండల అధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



చిక్కని నాడి

ఏ సభల కైనా, సమావేశాలకైన వేల సంఖ్యలో ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. పాదయాత్రలు చేసినా ఆత్మీయ సమ్మేళనాలైనా పార్టీలకతీతంగా ప్రజలు వస్తున్నారు. మొన్న బీఆర్ఎస్ సమావేశంలో వచ్చిన వారే నేడు కాంగ్రెస్ సభలకు వస్తున్నారు. ఎవరు ఏ పార్టీలో ఉన్నారో తెలియడం లేదు. కాంగ్రెస్ ,బీఆర్ఎస్,బీజేపీ పార్టీల కండువలు కప్పుకుంటున్నారు. ప్రజలు మాత్రం వారి మనసులో ఏముందో అంతుచిక్కడం లేదు. ప్రజల నాడి తెలియక నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఉపాధి లేక రోజు కూలి కోసం పార్టీల కండువాలు కప్పుకొని సభలకు వెళుతున్నామని ఓటర్లు మనసులో మాట చెబుతున్నారు.

- సమావేశాలకు పార్టీలేవైనా ప్రజలు తండోప తండాలు
- ఉపాధి కోసమే సభలకు ప్రజలు
- మా ఇష్ట మొచ్చిన వారికే ఓటు అంటున్న ప్రజలు
- తలలు పట్టుకుంటున్న నాయకులు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మరో మూడు నెలల్లో శాసనసభకు ఎన్నికలు జరగనుండగా వివిధ పార్టీల నాయకులు ప్రజల చుట్టూ తిరుగుతున్నారు. పాదయాత్రలు ఆత్మీయ సమ్మేళనాలు ఇంటింటికి రాజకీయ పార్టీలు పథకాలకు భూమి పూజలు అయిన వాటికి ప్రారంభోత్సవాలు ఇలా క్షణం తీరిక లేకుండా ప్రజల ప్రసన్నం కోసం రాజకీయ పార్టీలు సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. కాంగ్రెస్ బిఆర్ ఎస్ బీజేపీలో ఎన్నికల్లో తమన గెలిపించాలని విస్తృత ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకుల వ్యక్తిగత విధానాల వల్ల ప్రజలకు క్రమంగా దూరం అవుతూ వస్తున్నారు. అయినా మూడోసారి హ్యాట్రిక్ సాధించాలని ప్రజలను కలుస్తున్నారు. చిన్న చిన్న కార్యక్రమాలను సైతం అధికారికంగా నిర్వహిస్తూ ప్రజల మనసులను తమ వైపు తిప్పుకుంటున్నారు. నాగర్ కర్నూల్ లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి 9 రోజులుగా పాదయాత్ర పేరుతో గ్రామాలను చుట్టుతున్నారు. పింఛన్లు రైతు బంధు బీమా ఉచిత విద్యుత్తు కళ్యాణ లక్ష్మి పాలమూరు రంగారెడ్డి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ప్రజలకు చెబుతున్నారు. అయినా ప్రజలలో మాత్రం స్పందన అంతంత గానే ఉంది. గ్రామాలల్లో ప్రజా వ్యతిరేకత కనిపిస్తుంది. అందుకే బీఆర్ఎస్ మరింత పట్టుదలతో హామీల వర్షం కురిపిస్తున్నారు. వరి నాట్లు వేస్తూ కలుపుతీస్తూ గుంటుగా తోలుతూ ఇలా వ్యవసాయ క్షేత్రంలోనూ పనిచేస్తూ రైతులకు నన్నే గెలిపించాలని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సైతం విస్తృత ప్రచారం చేస్తున్నప్పటికీ గ్రూపు తగాదాల వల్ల ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారు. నాగర్ కర్నూల్ లో నాగం జనార్ధన్ రెడ్డి కూచుకుల్ల దామోదర్ రెడ్డి ఇరువురు పోటీపడుతున్నారు. అధిష్ఠానం ఎవరికి అవకాశం ఇస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. అయినా ఎవరికి వారే జన సమీకరణ చేస్తూ ప్రజా మన్ననలను పొందుతున్నారు. కల్వకుర్తిలో అధికార పార్టీకి దేటుగా కాంగ్రెస్ విస్తృత ప్రచారం నిర్వహిస్తుంది.అందువచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రజల చెంతకు వెళుతున్నారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. రెండేళ్ల నుంచి ఫౌండేషన్ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరైన సుంకిరెడ్డి కల్వకుర్తి నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే ఇక్కడి నుండి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్రెడ్డి మరోసారి తనే పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. 2018 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత వంశీచందర్ రెడ్డి ప్రజలకు దూరమయ్యాడు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మాత్రం ప్రజా దీవెనలు పొందుతూ అనేక సంక్షేమ పథకాలు సొంత డబ్బులతో ఖర్చు చేస్తున్నారు. జడ్చర్లలో అనిరుద్ రెడ్డి విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే పాదయాత్ర పేరుతో జడ్చర్ల నియోజకవర్గం కలియతిరిగాడు. తండోపతండాలుగా జనం వస్తున్నారు. అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పోటాపోటీ సభలు నిర్వహిస్తున్నారు. వనపర్తి లో మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి చిన్నారెడ్డి ఎంపీపీ మెగారెడ్డిలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎవరు సభలు పెట్టిన కిక్కిరిసిన జనంతో విజయవంతమవుతున్నాయి. వచ్చిన జనమే వస్తున్నారు. ఏ పార్టీలో చూసినా పాత మోకాలే కనిపిస్తున్నాయి. కాంగ్రెస్లో ఉన్న గ్రూపు తగాదాలతో మరోసారి నిరంజన్ రెడ్డి గెలవడం ఖాయమని తెలుస్తుంది. కాంగ్రెస్ బీఆర్ఎస్ లు పోటీపడి నిర్వహిస్తున్న సభలకు కూలీలను తరలిస్తున్నారనే అభియోగం ఉంది. నారాయణపేట దేవరకద్ర మక్తల్ గద్వాల అలంపూర్ నియోజకవర్గం లో సైతం ఇదే పరిస్థితి నెలకొంది.

ఎజెండా కరువు

పార్టీ ఏదైనా ప్రజా సమస్యలపై రాజకీయ పార్టీలు మాట్లాడడం లేదు. జెండాలు వస్తున్నాయి తప్ప వారి వద్ద ఏజెండా లేకపోవడం ఎలాంటి హామీలు ఇవ్వకపోవడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ముఖ్యంగా గతంలో చేసిన పనులను ఏ కరువు పెడుతున్నారు తప్ప గెలిస్తే తిరిగి ఏమి చేస్తారో చెప్పడం లేదు. కాంగ్రెస్ మాత్రం ప్రజలకు అనేక హామీలు ఇస్తూ మాకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం 500 కే సిలిండర్ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ తదితర అనేక హామీలు ఇస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. బీఆర్ఎస్ మాత్రం ప్రజలకు ఇస్తున్న వాగ్దానంలో ఎటువంటి కొత్తదనం లేదు. ఇక మూడవ స్థానంలో ఉన్నబీజీపీని రాజకీయంగా ఎవరు విశ్వసించే పరిస్థితిలో లేరు.

గురుపూజోత్సవం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలో లుంబిని పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురు పూజోత్సవాన్ని అత్యంత వైభవో పేతంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ కె లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన సుప్రసిద్ధ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ సమాజంలో సంస్కారం, మానవీయ సంబంధాలు, ఆదర్శవంతమైన సమాజం రూపు దిద్దుకోవాలంటే పాఠశాల స్థాయి విద్యనే మూలాధారమన్నారు. ఈ దశలోనే భవిష్యత్తు తరానికి అవసరమైన ఆదర్శ వ్యక్తిత్వ వికాసం విద్యార్థుల్లో రూపొందించ గలిగితే బంగారు భవితకు పునాది వేసిన వాళ్ళం అవుతామన్నారు. పౌర సమాజానికి , దేశానికి ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ప్రిన్సిపాల్ శ్రీమతి శ్వేతా సింగ్ తో పాటు ట్రస్మా నాయకులు లక్ష్మణ్, ప్రముఖ కవి కోట్ల, పూర్వ అధ్యాపకులు రాంప్రసాద్ , శ్రీమతి సంగీత ,చంద్రమౌళి , లుంబిని అధ్యాపకులు, లుంబిని చిరంజీవులు పాల్గొన్నారు.

10న పాలమూరులో సాహితీ పురస్కారాల ప్రధానం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10న జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం 2 గంటలకు ప్రజాకవి కాళోజీ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ పాకాల యశోధారెడ్డి జయంతి సందర్భంగా సాహితీవేత్తలకు సాహితీ పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు రావూరి వనజ, జి.శాంతారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాళోజీ సాహితీ పురస్కారాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహామండలి సభ్యులు డాక్టర్ నాలేశ్వరం శంకరంకు, పాకాల యశోధారెడ్డి సాహితీ పురస్కారాన్ని తెలంగాణ విద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ త్రివేణికి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్, క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి ప్రసిద్ధ కవి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ హాజరవుతారని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో సన్మానిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని కవులు, రచయితలు పాల్గొనాలని కోరారు.

ఏబీవీపీ గుండాలను అరెస్టు చేయాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సంగారెడ్డి లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను అడ్డుకునేందుకు ఎస్ ఎఫ్ ఐ నాయకుల పై దాడి చేసిన ఏబీవీపీ గుండాలను అరెస్టు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహా కార్యదర్శి సి రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై పోరాటం చేతకాక ,పోరాడేవారిపై భౌతిక దాడులు చేయడం అప్రజా స్వామి కం అవుతుందని వారు అన్నారు.. సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఎబివిపి దాడి. తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ ఎదుగుదల ఓర్వలేని మతోన్మాద ఎబివిపి ఈ సమావేశాలు అడ్డుకునేందుకు పక్కా ప్రణాళికతో కర్రలతో, రాళ్ళతో దాడి చేశారని తెలిపారు. ప్లీనరీ ఎర్పాట్లులలో జెండాలు,బ్యానర్స్ కడుతుంటే కావాలని గోడవ సృష్టించి రాళ్ళతో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ పై దాడి చేశారన్నారు. రమేష్ , జిల్లా నాయకత్వం పై తీవ్రంగా గాయపడ్డారన్నారు. పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకుల పై దాడి చేసి ఎదుగుదలను అడ్డుకోవాలని అనుకుంటే చరిత్రలో ఎం జరిగిందో ఎబివిపి నాయకులు తెలుసుకోవాలని సూచించారు.ఎస్ఎఫ్ఐ నాయకులపై చేసిన ఈ దాడిని ప్రజాస్వామిక వాదులు, మేధావులు, అభ్యుదయ శక్తులు ఖండించాలని ఏఐఎస్ఎఫ్ గా పిలుపునిస్తుంది.

12, 13న మండల స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలో ఎస్ జి ఎఫ్ 2023 మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడతాయని మండల విద్యాధికారి రాజు నాయక్ ఎంపీపీ బాలరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు వాలీబాల్ కబడ్డీ కోకో క్రీడలు అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు ఈనెల 12 13న ప్రభుత్వ ఉన్నత పాఠశాల అన్వాడ యందు నిర్వహించబడతాయని అన్నారు 12న కాబట్టి 13న వాలీబాల్ కోకో క్రీడలు నిర్వహిస్తారని అన్నారు పాల్గొనే బాలబాలికలు విధిగా తమ ఆధార్ కార్డు మరియు బోనఫైడ్ సర్టిఫికెట్ను తీసుకొని రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనాలని సూచించారు

ఓటర్ నమోదులో తప్పులు లేకుండా చూడాలి

మిడ్జిల్ : ఓటు నమోదులో తప్పులు లేకుండా బిఎల్ఓ లు ఓటర్ లిస్టులు సరిచేయాలని తాసిల్దార్ రాజు నాయక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. చనిపోయిన వారు ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని సూచించారు. ఓటర్ నమోదులో తప్పులు లేకుండా చూసుకునే బాధ్యత బి ఎల్ వోలేదేనని సూచించారు . ఓటర్ నమోదులో తప్పులు ఉంటే సరిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామాంజనేయులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి , జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య ఎంపీపీ బాలరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో గురువుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు తల్లిదండ్రులు జన్మనిస్తే విద్యార్థుల జీవితాన్ని ఇచ్చేది ఉపాధ్యాయులు అని అన్నారు నేడు సమాజం బాగుండాలంటే ఉపాధ్యాయుల కీలకమన్నారు. అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఆరుగురు ఉపాధ్యాయులను, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 17 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ కిష్టయ్య నాయక్ ,ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ,సింగిల్ విండో అధ్యక్షులు వెంకటయ్య ,ఆప్షన్ నెంబరు మన్నాన్ ,మండల విద్యాధికారి రాజు నాయక్ మండల గెజిటెడ్ ఉపాధ్యాయులు వివిధ సంఘాల నాయకులు మురళీకృష్ణ రాఘవేందర్ దేవిజా నాయక్ మదన్మోహన్ యాదవ్ కిస్తే నాయక్ మల్లేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

విధినిర్వహణలో నిజాయితీ ముఖ్యం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పోలీసులకు విధి నిర్వహణలో నిజాయితీ చాలా ముఖ్యమని జోగులాంబ జోన్ డిఐజి ఎల్ఎస్ చౌవణ్ అన్నారు. శుక్రవారం కొత్తగా శిక్షణకు ఉమ్మడి జిల్లా నుండి 26 మంది ఎంపికై వెళ్తున్న ఎస్సై అభ్యర్థులకు గుర్తింపు కార్డులు జారీ చేసి శిక్షణకు పంపించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ పోలీస్ జాబ్ సాధించగానే చాలామంది ప్రౌడ్ గా ఫీల్ అవుతు విధులు నిర్వహిస్తుంటారు, కానీ ప్రస్తుత సమాజం లో పోలీసు విధులు నిర్వహించే సమయం సమాజం మనల్ని గమనిస్తుందని తెలుసుకొని విధులు నిర్వహించవలసి ఉంటుందన్నారు. ముఖ్యంగా మన ప్రవర్తన, క్రమశిక్షణ, చురుకుతనం అణువుగా వుండడం చాకచక్యం చాలా ముఖ్యం అని తెలిపారు. చాలామంది బీద, మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వారె ఉన్నారని తెలిపారు., ఈ ఉద్యోగాలకు రాష్ట్రంలో లక్షల మంది విద్యార్థులు పోటీ పడితే వందల మంది మాత్రమే ఎంపిక అయ్యారని వారు అన్నారు. కఠోర దీక్ష లక్ష్యంతో శిక్షణ పూర్తి చేసుకొని రావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కే నరసింహ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా జీపీ భవనం

నవ తెలంగాణ బాలానగర్

మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని వీరన్న పల్లి గ్రామంలో కూలడానికి సిద్ధంగా ఉన్న పంచాయతీ భవనాన్ని శాశ్వతంగా మూసివేశారు .పక్కనే ఉన్న బీసీ కమిటీ హాల్ లో మీటింగ్లు సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. గతంలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంచాయతీ భవనం నిర్మించడానికి 20 లక్షల రూపాయలను మంజూరు చేశారు. స్థలము లేఖన డబ్బులు సరిపోకనా భవనాన్ని నిర్మించలేకపోయారు. ప్రస్తుతం పంచాయతీ భవనం ఆవరణలో టెంట్ హౌస్ కు సంబంధించిన వస్తువులను వేశారు. ప్రస్తుతం రేపు మాకు వర్షం పడితే కూలడానికి సిద్ధంగా ఉంది ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఇంజనీరింగ్ స్టూడెంట్ ప్రకారం అయితే స్థలం సరిపోవటం లేదని గ్రామ సర్పంచ్ పట్నం రాజు తెలిపారు. ప్రస్తుతం బీసీ కమిటీ హాల్ లోనే కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు సర్పంచి తెలిపారు



తెలంగాణలో మాత్రమే... దివ్యాంగులకు రూ. 4016 పింఛన్

- దేశంలో మరెక్కడ ఈ స్థాయిలో పింఛన్లు లేవు
- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేశంలో దివ్యాంగులకు రూ. 4016 పింఛన్ అందిస్తున్నది కేవలం తెలంగాణలో మాత్రమేనని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్ర వారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డలో ఉన్న ఆర్వీఎం మీటింగ్ హాల్లో జరిగిన ఓ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షా అలీమ్ కో వారి ఆధ్వర్యంలో 425 మంది దివ్యాంగవిద్యార్థులకు ఉచిత ఉపకరణాలను మంత్రి పంపిణీ చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ..విద్యార్థులకు సమైక్యరాష్ట్రంలో కనీసం తాగడానికి నీళ్ళు కూడా ఉండేవి కాదని... తెలంగాణ ఏర్పడిన తర్వాత పాఠశాలలో సకల సౌకర్యాలను కల్పించామని తెలిపారు. విద్యార్థుల దీవనలు ఈ ప్రభుత్వానికి కావాలన్నారు. దివ్యాంగుల కోసం సదరం క్యాంపులు క్రమం తప్పకుండా ఏర్పాటు చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోయి దివ్యాంగులకు పర్మినెంట్ డిజేబుల్ సర్టిఫికెట్ అందించేందుకు కృషి చేస్తామన్నారు. పిల్లలు దైవంతో సమానమని వారి వైకల్యం బాధను కలిగించినా, వారిని దైవుడిచ్చిన వరంగానే తల్లితండ్రులు భావించాలన్నారు. వైకల్యంతో ఉన్న పిల్లల తల్లితండ్రులు ఎప్పటికైనా వారు వైకల్యాన్ని జయిస్తారనే మనోధైర్యాన్ని కలిగి, పిల్లలకు అండగా ఉన్నప్పుడే మంచి ఫలితాలను సాధించగలుగుతారని అన్నారు. ఆ దిశగా మనోధైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటు వారికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్షా మహబూబ్ నగర్ వారి ఆధ్వర్యంలో అలీమ్ కో ద్వారా క్రచర్స్14, రోలేటర్లు 29, ట్రై వీలర్ సైకిళ్లు 4, వీల్ చైర్లు 69, ఆర్టిఫిషియల్ లింబ్స్ 52, వినికిడి పరికరాలు 148, యంఎస్ఐడి కిట్లు 107, బ్రెయిలీ కిట్లు 2... మొత్తం 425 ఉపకారణాలను మంత్రి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, జిల్లా విద్యాధికారి రవీందర్, సీఎంఓ బాలు యాదవ్, ఎంఈఓ మంజులాదేవి, కౌన్సిలర్లు కిషోర్ కుమార్, రామ్ లక్ష్మణ్, తిరుమల వెంకటేష్, సంధ్య శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని సవరించి అమలు చేయాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వ్యవసాయ కార్మికుల కోసం 1948 సంవత్సరంలో తీసుకొచ్చిన కనీస వేతనాల చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రస్తుత ధరలకు అనుగుణంగా చట్టాన్ని సవరించాలని, కనీస వేతనం రోజు కూలీ 800 వందల రూపాయిలుగా నిర్ణయించి అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మెహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.శుక్రవారం మహబూబ్ నగర్లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మెహన్ , అధ్యక్షులు పి జగన్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలు ,సామాజిక, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా కనీస వేతన చట్టాన్ని అమలు చేయవలసిన అవసరముందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిదేండ్ల నుండి వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని సవరించి అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కనీస వేతనాన్ని సవరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నర్సింహ్మా ,మహిళ కన్వీనర్ శివలీలా జిల్లా కమిటీ సభ్యులు అమ్మపూర్ ,కురుమూర్తి నాయకులు సంతయ్య ,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

'మున్సిపల్ కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలి '



నవతెలంగాణ -జడ్చర్ల

మున్సిపల్ కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలి జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ అన్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్ కి యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. , ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు, ఆకుల వెంకటేష్, మాట్లాడుతూ తెలంగాణ రాక ముందుకు ముఖ్యమంత్రి కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులందరి ని పర్మినెంట్ చేస్తానని చేప్పారన్నారు. నేటికీ 9 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా మమ్మల్ని పర్మినెంట్ చేయలేదన్నారు. వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. దశ లవారీ కార్యక్రమాలను రాష్ట్ర కమిటీ సూచనలు మేరకు కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు, అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.2012 నుంచి గత నెల 2023 వరకు దాదాపు 20 మంది కార్మికులు మరణించారని, వారికి ఎలాంటి ఈ పిఎఫ్ సంస్థ నుండి ఎలాంటి పరిహారం దక్కలేదని దీనిపైన తగు చ ర్యలు తీసుకోవాలని కమిషనర్ని కోరామన్నారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు,కోశాధికారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, కార్యవర్గ సభ్యులు, గిద్ద శంకర్, దేవమ్మ, ఎస్ విజయ్ కుమార్, కే కృష్ణ, ఫిట్టర్ యాదయ్య,లు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని తెలంగాణ వస్తే మా బతుకులు మారుతాయి అనుకున్నాము కానీ ఇంకా దయనీయ పరిస్థితులే మాకు ఉన్నాయి అన్నారు, మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు మాకు గుర్తింపు కార్డు లేవన్నారు. దళితులు,బీసీలు మైనారిటీలు, పనిచేస్తున్నారని, అందరికీ డబుల్ బెడ్ రూమ్ పథకం ద్వారా ఇండ్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో కార్మికులు, నాయకులు, విద్యాసాగర్, దేవమ్మ,రసూల్ బి, దేపల్లి రాజు,అరుణ్ కుమార్, నర్సమ్మ,, శ్యామల,కిరణప్ప,లు పాల్గొన్నారు.

' జడ్చర్ల ఎమ్మెల్యేను లక్ష్మారెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపిద్దాం '



నవ తెలంగాణ- మిడ్జిల్

జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డిని నాలుగోసారి జడ్చర్లలో లక్ష మెజార్టీతో గెలిపిద్దామని బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి, బాలు, మండల అధ్యక్షులు పాండు, ఎంపీపీ సుదర్శన్, అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీఎస్ ఫంక్షన్ హాల్లో మండల యూత్ వింగ్ అధ్యక్షులు, పట్నం బంగారు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు,. గత పాలకుల నిర్లక్ష్యంతో జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపొందినంక జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. నాలుగోసారి జడ్చర్లలో బి ఆర్ ఎస్ జెండా ఎగర వేయడం ఖాయమని తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈనెల 10 తేదీన జడ్చర్లలోజరిగే యువత సభకు ప్రతి ఊరు నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, నాయకులు ప్రతాపరెడ్డి, బరిగల బాలయ్య, సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజు వీరారెడ్డి, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు నవీనాచారి కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ వెంకట శివ ప్రసాద్ , మల్లేష్, గోపాల్, ప్రేమ్ కుమార్ పరశురాములు చీముడి రాములు,తిరుపతి నాయక్, బరిగల సురేష్, మంగలి శ్రీనివాసులు, వివిధ గ్రామాలకు చెందిన యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

నవతెలంగాణ- జడ్చర్ల

బీఆర్ఎస్ పార్టీ లోకి నిరంతరయంగా కొనసాగుతున్న వలసలులి.

బీఆర్ఎస్‌లోకి నిరంతరయంగా కొనసాగుతున్న వలసలు.జడ్చర్ల మున్సిపాలిటీ 19వ వార్డు నిమ్మబాయి గడ్డకు చెందిన 30 మంది మైనారిటీ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సభ్యులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. దేశంలో ఎవరికి సాధ్యపడని సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రూపొందించి అమలు పరుస్తున్నారన్నారు. గత తొమ్మిది ఏళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలన్నారు.పనిచేసే వారికి అండగానిలవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకుకూరలుతోనే ఆరోగ్యం : సర్పంచ్ నిరంజన్

నవ తెలంగాణ- మిడ్జిల్

గర్భవతులు, బాలింతలు ఆకుకూరలు మొలికెత్తిన విత్తనాలు తింటే ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ కే నిరంజన్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాణి పేట గ్రామంలో అంగన్వాడి సెంటర్ పోషణ మాసము కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినంక ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్వాడి సెంటర్ల బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అంగన్వాడి సెంటర్లో పౌష్టిక ఆహారం అందించక ఎంతోమంది నిరుపేద పిల్లలు, బాలింతలు ,గర్భవతులు, అనారోగ్యానికి గురి అయ్యేవరని ఆవేదన వ్యక్తం చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అంగన్వాడి సెంటర్ల బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని, పేద మహిళలు కోసం అంగన్వాడి సెంటర్ల పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని మహిళలు పిల్లలు గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడి సెంటర్లలో ఇచ్చే పాలు, గుడ్లు, బాలమృతం, పప్పులు, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద మహిళలు గర్భవతులు బాలింతలు పిల్లలు అంగన్వాడి సెంటర్ కి వచ్చే విధంగా అంగన్వాడి టీచర్లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుదర్శన్, సూపర్వైజర్ సావిత్రి, అంగన్వాడి టీచర్ మైమునా, మంజుల, దుర్గాన బేగం, లీలావతి ,లక్ష్మి, బాలేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఆరకటికెలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

నవ తెలంగాణ- మిడ్జిల్

ఆరకటికలకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ రంగాలలో ప్రాధాన్యత కల్పించాలని స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన నేటికీ ఆరకటికలు చట్టసభలలో అన్ని పార్టీల నాయకులు ప్రాధాన్యత కల్పించలేదని ఆరకటికల సంఘం మండల అధ్యక్షులు నరేందర్ అన్నారు. ఆరెకటికల సంఘం నూతన మండల అధ్యక్షులుగా నియమించినందుకు మిడ్జిల్ మండల ఆరకటికలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఆరకటికలకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ జడ్పీ చైర్మన్ల పదవులలో ఆరకటికలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాకు ఒక జెడ్పిటిసీ ,ఎంపీపీని, రిజర్వేషన్ కల్పించాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న మండల అధ్యక్షున్ని మండల కమిటీని శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివరాములు, రమేష్ జి శ్రీధర్, నాగేశ్వర్, ప్రకాష్ జి, శ్యాంజి, వివిధ గ్రామాల చెందిన ఆరకటిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం 09 సెప్టెంబర్ 2023 | www.navatelanaga.com

మంత్రి నివాసంలో వరలక్ష్మి పూజలు



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజలు నిర్వహించారు. ఈ పూజలో మంత్రి దంపతులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వాసంతి పూజలు చేశారు. ఈ వేడుకలకు జిల్లా కేంద్రంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బోనాలతో ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ వనపర్తి

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులు బోనాలను తయారు చేసి ఆటపాటలతో డప్పు వాయిద్యాలతో పోచమ్మకు నైవేద్యంగా పెట్టి తమ నిరసనను తెలిపారు. జిల్లా కేంద్రంలోని రామాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం పరిధిలోని పోచమ్మ దేవాలయం వరకు ర్యాలీ చేపట్టారు. జిల్లాలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో చేపట్టిన సమ్మె శుక్రవారానికి 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా సమగ్ర శిక్ష జేఏసీ అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక్కొక్కరు ఒక్కొక్క విభాగం నుంచి 10, 15, 20 సంవత్సరాల నుంచి ఉద్యోగాల్లో సేవలు చేసిన వారు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 22,000 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉన్నారని చెప్పారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించలేక ఆర్థిక సమస్యలతో అతలాకుతలం అవుతున్నారని చెప్పారు. తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించలేక, ఇతర పనులు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులను పడుతున్నారన్నారు. జీతాలు సరిపోక పిల్లల చదువులు, వైద్య ఖర్చులను భరించలేకపోతున్నారని చెప్పారు. అనారోగ్యాల పాలైతే బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ జీతాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోశాధికారి భాలవర్ధన్, సహాయ కార్యదర్శిలు ఉమామహేశ్వర్ రెడ్డి సౌమ్యరాణి, వెంకటేష్, మీడియా ఇన్చార్జ్ వహీద్, రవి, మహిళా అధ్యక్షురాలు అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ - మదనాపురం

వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రతన్ కుమార్ తెలిపారు.వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశాల అనుసారంతో మదనాపురం మండల కేంద్రంలోని ఎస్సి బాలుర వసతి గృహంలోని 42 మంది విద్యార్థులకు శుక్రవారం వైద్య పరీక్షలు చేపట్టి మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారు. సీజనల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు శుభ్రతను పాటించాలన్నారు.దోమలను అరికట్టాలన్నారు.అనారోగ్యంతో ఉంటే స్థానిక సిబ్బంది చేత వైద్య సదుపాయాలను కల్పించుకోవాలని వెల్లడించారు.కార్యక్రమంలో వార్డెన్ బెనర్జీ,హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.

కొండచిలువను పట్టివేత



పెబ్బేరు : పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో గొల్ల ఆనంద్ పొలం దగ్గర కొండచిలువను రైతు ఆనంద్ గుర్తించారు. విషయాన్ని తెలుసుకున్న కృష్ణ సాగర్ స్నేక్స్ సొసైటీ వారు పెబ్బేరుకు వచ్చి కొండచిలువను పట్టుకొని పోవడం జరిగింది. కృష్ణ సాగర్ మాట్లాడుతూ పాముల వల్ల రైతులకు లాభమే గాని నష్టం లేదని మీకు ఏక్కడైనా పాములు కనబడితే చంపకుండా ఇదేవిధంగా మాకు సమాచారం అందిస్తే వాటిని పట్టుకొని వెళ్లి శ్రీశైలం అడవుల్లో వదిలిపెడతామని చెప్పారు. కృష్ణ సాగర్ కు, వారి బృందానికి పొలం యజమాని ఆనంద్ వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉన్నత చదువుల కోసం ఆర్థికంగా ఆదుకోండి

మదనాపురం : మంచి ర్యాంకుతో ఉన్నా తాను ఎం పార్మసి చేయుటకు పేదరికం అడ్డొచ్చిందని దీనగాథతో మదనాపురం మండలానికి చెందిన అజ్జకొలు సుధారాణి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి మదనాపురంలో శుక్రవారం వినతిపత్రం అందించింది.చిన్నతనంలోనే తండ్రి నాగన్నను పోగొట్టుకున్న ఆమెకు తల్లి సరోజయే అన్నియై ఇంటర్ వరకు గురుకులంలో , బి ఫార్మసీ కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో చదివించిందన్నారు.తరువాత ఉన్నత చదువుల కోసం ఇండియా లేవల్ లో జరిగిన జి ప్యాట్ ఎన్ఐపిఈఆర్ లో పరీక్ష రాసి అస్సాంలోని గౌహతి కళాశాలలో సీటు సంపాదించానని తెలిపింది. పేదరికంతో ఉన్నా ఆమె రెండు లక్షలు ఫీజు కట్టేందుకు ఎంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు సూచించారు. ఆర్థికంగా లేని బీద కుటుంబంపై జాలీ చూపి పీజు కట్టేందుకు ఆర్థికంగా ఆదుకోవాలని, ఉన్నత చదువులను చదివి ఆమె లాంటి బీద వారికి తోడ్పాటుగా ఉంటానని ఎమ్మెల్యే ఆలతో వేడుకొన్నట్లు వెల్లడించారు. స్పందించిన ఎంఎల్ఏ ఉన్నత చదువుకోసం సుధారాణికి అండగా ఉంటానని తెలిపారన్నారు.

ఆపద కుటుంబాలకు మేఘారెడ్డి ఆర్థిక చేయూత

నవతెలంగాణ- పెబ్బేరు

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అప్పన్న హస్తం అందిస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ నేత మెగా రెడ్డి శుక్రవారం పెబ్బేరు మండలంలో పలు గ్రామాలలోని బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. పట్టణంలోని గాడిముడి ఆంజనేయులు కుటుంబానికి 5000, తోమాలపల్లి పల్లె అన్న కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందించారు. భూ నదిపూర్ గ్రామానికి చెందిన అనీఫా బేగం, వీరపాగ ఎల్లయ్య ఆరోగ్య చికిత్సల కోసం ఐదు వేల చొప్పున ఒక్కొక్కరికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మేఘారెడ్డికి బాధిత కుటుంబాల తరఫున కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్, వెంకటేసాగర్ నాయకులు రంజిత్ కుమార్, సత్యనారాయణ తో తదితరులు పాల్గొన్నారు.



ఏడి నరహరికి డీఈవోగా పదోన్నతి



వనపర్తి : వనపర్తి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తున్న కే నరహరికి డీఈవోగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరువులు జారీ చేసింది. నాగర్ కర్నూల్ జిల్లా డిఇఓ గోవిందరాజులు వనపర్తి జిల్లా అడిషనల్ డీఈవోగా బాధ్యతలు నిర్వహించిన తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించిన వెలువరించిన నేపథ్యంలో డీఈవోగా నరహరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు డీఈఓ, నరహరిని ఘనంగా సన్మానించారు. డివోని సన్మానించిన వారిలో యూటీఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవి ప్రసాద్ గౌడ్, కృష్ణయ్య, యూటీఎఫ్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, హమీద్, తిమ్మప్ప, ఏ వెంకటేష్, అయోధ్య రామయ్య భగవంతు తదితరులు ఉన్నారు.

టెట్ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లాలో సెప్టెంబర్ 15వ తేదీన జరిగే టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఐ.డి. ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యా శాఖాధికారి ఆధ్వర్యంలో టెట్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై జరిగిన సమన్వయ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. టెట్ పరీక్షలను అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ పరీక్షలు 15వ తేదీన ఉదయము, మధ్యాహ్నం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి పరీక్ష , మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో ఉదయం 7186 మంది విద్యార్థులు, మధ్యాహ్నం 5547 మంది పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఉదయం 30 సెంటర్లు మధ్యాహ్నం కొరకు 25 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 15వ తేదీన నిర్వహించే పరీక్షల్లో హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష ప్రారంభం కావడానికి ముందే పరీక్ష కేంద్రం లో ఉండాలని సూచించారు. ఉదయం 8.45 గంటల తరవాత ఎవరు వచ్చిన అనుమతించమన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.15 వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. అభ్యర్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు తీసుకు రావద్దని సూచించారు. ఆన్లైన్ ద్వారా హాల్ టికెట్ లు డౌన్ లోడ్ చేసుకున్నప్పుడు ఒకవేళ ఫోటో లేకుండా హాల్ టికెట్ డౌన్లోడ్ అయితే ఫోటో అతికించి గెజిటెడ్ అధికారితో సంతకం చేయించుకొని రావాలని విద్యార్థులను సూచించారు. విద్యార్థులకు గేటు దగ్గర పకడ్బందీగా చెకింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

పరీక్షల భద్రత కోసం పోలీసు శాఖ బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షల పర్యవేక్షణకు జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రములో విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలి. ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాల నిఘా లోనే పేపర్లు తెరవాల్సి ఉంటుంది. మునిపాలిటీ నుంచి శానిటేషన్, తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ ఏర్పాట్లు, పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటుతో పాటు గాలి, వెలుతురు ఉండే విధంగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు పరీక్షా సమయాలను అనుసరించి ఆర్టీసీ బస్సులను సజావుగా నడపాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా ఇన్విజిలేటర్లకు, ఇతర సిబ్బందికి శిక్షణ బాగా ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, జిల్లా విద్యా శాఖాధికారి నరహరి, గోవిందరాజులు, డి.ఎస్పీ ఆనంద్ రెడ్డి, ఆర్.టి. ఒ రామేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకుడు రమేష్ రెడ్డి, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి మధుకర్, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖ తరఫున సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన ప్రజా ప్రతినిధులు, ఇతల పార్టీల నాయకులు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో శ్రీరంగాపురం వార్డు మెంబర్ కేశపాగా చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ ముంత మద్దిలేటి, మాజీ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గంగాధర్, హరిప్రసాద్ గౌడ్, గుంటి శివ, ఈశ్వర్ నాయుడు, ముంత సురేందర్, రాఘవేంద్ర ను మంత్రి గారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్ల పాలనలో చేసిందేమి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవాడి బతుకులు ఇంకా పేదవాడిగానే ఉండేవని, ఎక్కడ చూసినా తాగడానికి కూడా గుక్కెడు మంచినీళ్ల దొరికేవి కావని, ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆరోజు వలసలు పోయేవాళ్ళమని, కానీ ఇప్పుడు పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా కళ్ళకు ఆహ్లాదకరంగా పచ్చని పంటలు, రైతన్న కళ్ళలో ఆనందం కనిపిస్తుందని, ఈరోజు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుండడంతో ఆయనతో కలిసి పని చేయడానికి శుక్రవారం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆర్.గాయత్రి పృథ్వీరాజు, సర్పంచ్ వినీలరాణి కురుమయ్యా, ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్ గౌడ్, బిఆర్ఎస్ టౌన్ యూత్ అధ్యక్షులు గుంటి వెంకటేష్ సాగర్, వార్డు మెంబర్ సంపత్ నాయుడు, శ్రీరంగాపురం సగర సంఘం అధ్యక్షులు గుంటి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ లో చేరికలు..

అనంతరం ఖిల్లాఘనపూర్ మండలం నుండి బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ ల నుండి రాష్ట్ర ఆయిల్ పామ్ సాగు సలహాదారులు, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరిన 30 మంది .. కండువాలు కప్పి మంత్రి నిరంజన్ రెడ్డి ఆహ్వానించారు.

మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎమ్ఆర్ , సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ -వనపర్తి

మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎమ్ఆర్ , సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలను కేటగిరీల వారీగా చెల్లించాలని వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి లకు సీఐటీయూ ఆధ్వర్యంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఉద్యోగులు వేరువేరుగా వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ ఎమ్ఆర్ , సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. వేతనాలను కేటగిరీల వారీగా చెల్లించాలని ,ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లు 21000 ఇవ్వాలన్నారు. ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 30 వరకు వివిధ దశల్లో దశ ల వారి కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని కార్మికులంతా వివిధ దశల్లో జరుగుతున్న కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రెండో పీఆర్సీ కమిషన్ సిఫారసు చేయబోయే ఐఆర్ మధ్యంతర భృతిని మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు వర్తింపజేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలన్నారు. మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులు కాకుండా మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులనుండే కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేర్చుకోవాలన్నారు. వెల్ఫేర్ బోర్డు కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.చంద్రయ్య, పట్టణ అధ్యక్షులు గడ్డం కురుమ య్య, ఉపాధ్యక్షులు యాదగిరి, పట్టణ నాయకులు బాలు, సురేందర్ , నరేష్ ,శాంతయ్య, మన్యం, చందు, వెంకటమ్మ, గోపాలమ్మ ,మన్యం, లాల్, గోపాల్, కురుమూర్తి పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల ఆత్మగౌరవసభను జయప్రదం చేయండి



నవ తెలంగాణ - మిడ్జిల్

ఈ నెల 12న హైదరాబాదులో రవీంద్ర భారతి లో నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయడానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ వెంకట శివ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణుల సంఘం మండల అధ్యక్షులు యాదయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాటాడారు. తెలంగాణ రాష్ట్రంలో రజకులకు వారి వృత్తి వారు చేసుకునే విధంగా ప్రభుత్వ ఏ విధంగా జీవో అమలు చేసిందో, అలాగే నాయి బ్రాహ్మణుల వృత్తి వారు చేసుకున్న విధంగా జీవో విడుదల విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణ కులానికించపరచ విధంగా మాట్లాడితే నాయి బ్రాహ్మణులపై వారిపై దాడులు చేసిన వారిపై అట్రాసిటీ కేసులో నమోదు అయ్యేవిధంగా చట్టం అమలు చేయాలన్నారు. చట్టసభలలో నాయి బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర నామినేట్ పదవులను అన్ని పార్టీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100శాతం రుణాలు మంజూరు చేయాలని 55 సంవత్సరాలు నిండిన నాయి బ్రాహ్మణులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేవదాయ శాఖలో సేవలందిస్తున్న వాయిద్య కళాకారులకు, ఉద్యోగ భద్రత కల్పించాలని ,అలాగే తలనీలాల కాంట్రాక్టు నాయి బ్రాహ్మణులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు నాయి బ్రాహ్మణులకు పాలకవర్గం ఏర్పాటు చేయలేదు కాబట్టి ప్రభుత్వం బడ్జెట్లో ప్రకటించిన 500 కోట్లు మంజూరు చేస్తూ పాలకవర్గాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సంఘం మండల నాయకులు, వాడియాల మంగలి నరసింహ, మామిడి మాడ శ్రీనివాసులు ,లక్ష్మీనారాయణ ,అశోక్, శరణ్ ,రాఘవేందర్ ,వెంకట్, నారాయణ, పాల్గొన్నారు.

గోబర్ గ్యాస్ ప్లాంట్ ను రాష్ట్ర పరిశీలకులు పరిశీలన

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజిపేటలోని కస్తూరిబా గాంధీ పాఠశాల ఆవరణలో నిర్మించిన గోబర్ గ్యాస్ ప్లాంట్ ను శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పథకం రాష్ట్ర పరిశీలకులు అరవింద్ పరిశీలించారు. మండల అధికారులతో కలిసి ఆయన తిమ్మాజీపేటలోని సూపర్ ప్లాస్టిక్ గోదామును పరిశీలించి ప్లాస్టిక్ ఎక్కడినుంచి సేకరిస్తున్నారు. తదితర వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పథకం కింద కేజీబీవీ పాఠశాలలో నిర్మించిన గోబర్ గ్యాస్ ప్లాంట్ ను పరిశీలించి వివరాలు సేకరించారు. పాఠశాలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఎంపీడీవో కరుణశ్రీ ఎంపీ ఓ బ్రహ్మచారి ప్రత్యేక అధికారి సుజాత తదితరులు ఉన్నారు.

ద్వారకనగరంలో దోమల మందు పిచికారి

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని ద్వారకానగరం గ్రామంలో శుక్రవారం నాడు దోమల మందును పిచికారి చేసినట్లు సర్పంచ్ అనితశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. దోమల వల్ల రోగాలు రాకుండా గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాల్లో నీటిని నిల్వ ఉంచకూడదని,రాత్రి పూట దోమ తెరలను వాడాలని సూచించారు.

తపాలా ద్వారా విదేశాలకు పార్సెల్ పంపే సౌకర్యం

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

తపాలా శాఖ ద్వారా ప్రజలు విదేశాలలో ఉంటున్న స్నేహితులకు బంధువులకు వివిధ రకాల పార్సిల్ లు పంపుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు జిల్లా తపలాధికారి విక్రమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలోని తపాలా కార్యాలయంలో అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ ద్వారా డాక్ నిర్యాత్ కేంద్ర పథకం పేరుతో పార్సెల్ సౌకర్యం జిల్లా కేంద్రంలోని తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేశామని, తపాలా ద్వారా తక్కువ ఖర్చుతో వేగంగా నాణ్యమైన సేవలందించేందుకు విదేశాలకు పార్సెల్ సౌకర్యాన్ని తపాలా శాఖ ప్రవేశపెట్టిందని వివరించారు. ప్రజలు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని తపలాధికారి విక్రమ్ కోరుతున్నారు. కార్యక్రమంలో తపాలా సిబ్బంది రవికుమార్ ,బీపీఎంలో తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి

నర్వ:నర్వ మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద కృష్ణాష్టమి వేడుకలను వివాహకులు గోకుల్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఉదయము స్వామివారికి జలాభిషేకము,ప్రత్యేక పూజలు నిర్వహించి సమర్పించారు.స్వామివారిని ఊయలలో ఊరేగించారు. సాయంత్రం రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవ అనంతరం పాలవుట్ల కార్యక్రమాన్ని జరిపించారు.ఉట్లు కొట్టిన వారికి నగదు బహుమతి ప్రోత్సాకాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలలో అలరించిన చిన్నారులు



మదనాపురం : మండలంలో గురువారం రాత్రి కృష్ణా ష్టమి వేడు కలను ప్రజలు ఘనంగా జరుపు కున్నారు.ఈ వేడుకలలో శంకరమ్మ పేట గ్రామ సర్పంచ్ పద్మమ్మ అంజన్న మనుమడు, మనుమరాలు చిన్ని కృష్ణ, రాధా వేషాలలో పలు నృత్యాలు చేసి అలరించారు. గ్రామస్తులతో పాటు నాయకులు చిన్నారుల ముచ్చటను చూసి అభినందించారు.

వివాహా వేడుకల్లోమాజీ మంత్రి చిన్నారెడ్డి



వనపర్తి : వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండల కేంద్రంలో దేవరశెట్టి శేషయ్య కుమారుడి వివాహానికి మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ పెళ్లి వేడుకలకు ఖిల్లా గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, డాక్టర్ నరేందర్ గౌడ్ పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న, ధర్మారెడ్డి,భాస్కర్, గోవింద నాయక్, చిట్యాల లింగస్వామి, మైబు, ఆంజనేయులు, నర్సింలు పాల్గొన్నారు.


నేడు పెన్షన్ ప్రెసిడెంట్ కాపీలు పంపిణీ

నవతెలంగాణ- వీపనగండ్ల

కొల్లాపూర్ పట్టణంలో శనివారం ఎస్ఎం గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 11 గంటలకు వికలాంగులకు పెంచిన పెన్షన్ ప్రెసిడెంట్ కాపీలను కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో కథలప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు మండలంలోని ఆయా గ్రామాల్లోని వికలాంగులు కొల్లాపూర్ వెళ్లి ప్రెసిడెంట్ కాపీలు తీసుకోవాలని సూచించారు

నేడు యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ

నవ తెలంగాణ- చిన్నంబావి



అణగారిన వర్గాల ప్రజా గొంతుక, సమాజమే జీవితం అనుకుని అహర్నిషలు కష్టపడుతు తన జీవితాన్ని, ఆరోగ్యాన్ని కూడ లెక్క చేయకుండా చివరిదాక ప్రజల కోసమే జీవించిన వ్యక్తి ప్రజా "యుద్ధ నౌక గద్దరన్న సంస్మరణ సభ" ఈ శనివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు దగడపల్లి గ్రామ యువత తెలిపారు దగడపల్లి గ్రామంలో గద్దర్ అన్నకు పాటతో నివాళి (గద్దరన్న శిష్యా కళా బృందం చే) ప్రోగ్రాం జరుగుతుందని ప్రోగ్రామ్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియ యునివర్సిటీ సభ్యులు గడ్డం శ్రీనివాస్ హజరవుతున్నారని యువకులు, విద్యావంతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు.

కనిపించని "కరుణామయుడు"మంత్రి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ-రేవల్లి

గోపాలపేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన బల్మూరి శ్రీనివాసులు గౌడ్ . కొన్ని నెలల నుండి హార్ట్ ప్రాబ్లెమ్ " తో ఇబ్బందిపడుతూ హైద్రాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌడ్ ని శుక్రవారం రోజు హైద్రాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యస్. శ్రావణ్ కుమార్ విషయం తెలుసుకున్న వెంటనే అక్కడికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా ఈ విషయాన్ని మంత్రి వర్డీలు శ్రీ నిరంజన్ రెడ్డి గారికి తెలపగా, మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ ఆసుపత్రి యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికురాలు గంధం గోవిందమ్మ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకుని పారిశుధ్య కార్మికురాలి గంధం గోవిందమ్మ కుటుంబానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి పార్టీ ఎన్నికల సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి కుటుంబ సభ్యులకు 10000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సహాయాన్నికంచిరావుపల్లి ముఖ్య నాయకులు,కార్యకర్తలు వెళ్లి వారికుటుంబాలకి అందచేశారు.

లింగోజి రావు ఆశయాలను కొనసాగిస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు



కందనూలు : వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు లింగోజిరావు ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం లింగోజిరావు పదవ వర్ధంతి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన సాహిద రైతాంగ పోరాటంలో ఈ ప్రాంతంలో పోరాడాలని కొరియర్‌గా పని చేశారని తెలిపారు. నాగర్‌కర్నూల్ డివిజన్ ప్రాంతంలో సీపీఐ(ఎం) నిర్మాణానికై శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. అనేక రాజకీయ అవకాశాలు వచ్చిన చివరి కంట వరకు సీపీఐ(ఎం) లోనే కొనసాగారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా ద్వారానే పరిష్కారమవుతాయని నమ్మిన నాయకుడని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసినప్పుడే లింగోజి రావుకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత, మాజీ ఎంపీటీసీ ఏటిగడ్డ యాదయ్య, మండల కార్యదర్శి అశోక్, సత్యనారాయణ, శ్రీనివాస్, శివరాం పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు సన్మానం



బిజినేపల్లి : మండల పరిధి లోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన రైతు కుటుంబాలకు చెందిన విద్యార్థులు అధినారపు వినోద్‌కుమార్, సాగర్, చంద్రశేఖర్ నాయక్ నీట్‌లో ఉత్తమ ప్రతిభ సాధించి గవర్నమెంట్ సీట్లు సాధించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి వారిని శాలువాతో సన్మానిం చారు. మీరు ఉన్నత చదువులు చదివి సమాజానికి, మీ తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు సాధించి పెట్టాలని ఆయన కోరారు. కార్య క్రమంలో గుడ్లనర్వ మాజీ సర్పంచ్ మల్లికార్జున నాయక్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లేట్ల బాలస్వామి, ఆర్.మన్యం, సంజీవ, పద్మ శీను, లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు.

తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌లకు సన్మానం

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయానికి నూతనంగా వచ్చిన తహసిల్దార్ ఎండి.యూసుఫ్ అలీ, డిప్యూటీ తహసిల్దార్ రమేష్ నాయక్‌లను శుక్రవారం మాల మహానాడు నాయకులు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముచ్చటోతు శంకర్, రాష్ట్ర నాయకులు తగిలి వెంకటస్వామి, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రెసిడెంట్ మారేడు యాదగిరి, కవి గాయకుడు డాక్టర్.గాదరి చంద్రశేఖర్, మాల మహానాడు జిల్లా సలహాదారు తలారి లక్ష్మణస్వామి, జిల్లా కార్యదర్శి జెట్టి కుర్మయ్య, పెద్దకొత్తపల్లి మండల ప్రధాన కార్యదర్శి చింతకింది విష్ణు, జానపద కళాకారులు గడ్డం కృష్ణయ్య, గడ్డం యాదగిరి ఉన్నారు.

సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి : సీఐ



తెలకపల్లి : ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు సిగ్మా మైక్రో సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ సీఎల్ఆర్ విద్యా సంస్థ సభ్యులు చీమర్ల దామోదర్ రెడ్డి అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని నాగర్‌కర్నూల్ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 వతరగతి మెరిట్ విద్యార్థులకు జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి రూ.37వేలు సీఎల్ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి.రాజమహేందర్ రెడ్డితో కలిసి నగదు, పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి.దామోదర్ రెడ్డి గత 7సంవత్సరాలుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమన్నారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఎదిగి నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను తెలుపుతూ కొల్లాపూర్ కోటపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శివ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాలపీరు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి ఉదయ్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గులాం రసూల్, మండల నాయకులు మురళీధర్ రెడ్డి, హుస్సేన్, ముష్టిపల్లి ఎంపీటీసీ ఖాజా, మాల మహానాడు మండల అధ్యక్షుడు నరసింహ, నాయకులు రామస్వామి, చిన్న రాములు, రామచందర్, తిరుపతయ్య, పరశురాం, కృష్ణ పాల్గొన్నారు.

కరెంటు లేక పలు గ్రామాలు చిమ్మ చీకట్లో

ఉప్పునుంతల : మండల పరిధిలో పెనిమిళ్ల, రాయిచెడు గ్రామాలలో ప్రతిరోజు సాయంత్రం కాగానే రెండు గంటలపాటు కరెంటు లేకపోవడం పట్ల గ్రామ ప్రజలు వంట చేసి భోజనం చేసే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం శ్రీకృష్ణాష్టమి పండుగ రోజు కూడా కరెంటు లేకపోవడం తో కాలు బయట పెట్టాలంటే చీకట్లో పాములు ఉంటాయని భయంతో ప్రజలు జంకుతున్నారు. విద్యుత్ సమస్య పరిష్కరించి రాత్రి వేళలో కరెంటు గ్రామాలలో ఉండేటట్లు చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యపై మండలం విద్యుత్ ఏఈ అమర్‌సింగ్ వివరణ కోరగా సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య లేకుండా చూస్తామని సానుకూలంగా స్పందించారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఉప్పునుంతల : మండల పరిధిలోని పెనిమిళ్ళ గ్రామానికి చెందిన పసుల జంగయ్య అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం విషయాన్ని తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నేతలు, తెలంగాణ ఉద్యమ నాయకులు అడ్వకేట్ రాజేందర్, బిక్కుమడ్ల, రాజేష్, సత్యనారాయణ, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గద్దర్ సంస్మరణ సభ కరపత్రం విడుదల

బల్మూరు : ఈనెల 13వ అచ్చంపేట పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న గద్దర్ సంస్మరణ సభను విజయవంతం చేయాలని కోరుతూ నిర్వాహకులు కరపత్రాలను విడుదల చేశారు. సంస్మరణ సభకు వెన్నెల, విమలక్క హాజరవుతారని వారు తెలిపారు. అచ్చంపేటలో 13న సాయంత్రం 4గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. పట్టణంలో ప్రజా యుద్ధనౌక గద్దరన్న, సియాసత్ పత్రిక ఎడిటర్ జహీర్ అలీఖాన్ సంస్మరణ సభను నిర్వహిస్తారని తెలిపారు.

దేవాలయం నిర్మాణానికి విరాళం

వెల్దండ : మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న పెద్దమ్మ దేవాలయం పునర్నిర్మాణం కోసం గ్రామానికి చెందిన నూనె రాజు రూ.15వేలు ఆలయ కమిటీ నిర్వాహకులకు శుక్రవారం అందజేశారు. దేవాలయ నిర్మాణం కోసం తనవంతుగా ముందు ముందు మరింత సహకారం అందిస్తానని తెలిపారు. త్వరలో దేవాలయ నిర్మాణం పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురానట్లు ఆలోచించ చైర్మెన్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



తాడూర్ : మండలంలో 2వ రోజు పాదయాత్ర మేడిపూర్, గుంతకోడూర్, యాదిరెడ్డిపల్లి 11 కిలోమీటర్లు మండల కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ యువత, రైతాంగం, వృద్ధులు, మహిళలు బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి జరుగు తుందని భావిస్తున్నారని, అందుకే మళ్ళీ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తామని భరోసా ఇస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ నిర్వహించిన అభివృద్ధి ఫలాలే, సంక్షేమ పథకాలే అభివృద్ధి బాటలో పయనించే దిశగా చేస్తున్నాయన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, యువకులు పాల్గొన్నారు.

విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రిలే నిరాహార దీక్షలు



కందనూలు : జిల్లా కేంద్రంలో శుక్రవారం విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగస్తుల సంఘం రిలే దీక్షలు ఐదో రోజులో భాగంగా బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీన ర్ డి.అరవింద్ చారి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సంద ర్భంగా అరవింద్ చారి మాట్లాడుతూ సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులను విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. వారికి బీమా రూ.10 లక్షలు, ప్రమాద బీమా రూ.5లక్షలు, హెల్త్ ఇన్సూ రెన్స్ సదుపాయం కల్పించాలనే వారి న్యాయమైన డిమాండ్లను సీఎం కేసీఆర్ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం చేపట్టిన రిలే దీక్ష డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఎలక్షన్లు సమీపిస్తున్న తరుణంలో అందరు కలిసి తగిన బుద్ధి చెబుతారన్నారు. లేని పక్షంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించా రు. కార్యక్రమంలో యాదగిరి, మల్లేష్, నితిన్, రాజుయా దవ్, నిరంజన్ యాదవ్, రాము, శ్రీను పాల్గొన్నారు.

పెద్ద గుడిబండ శివాలయంలో..

గుప్త నిధుల తవ్వకాలకు యత్నం

- ఇది మూడోసారి అంటున్న స్థానికులు
- దుండగులను గుర్తించి శిక్షించాలి

నవతెలంగాణ-బల్మూరు

మండలంలోని కొండనాగుల గ్రామ పరిధిలోని పెద్ద గుడిబండ శివాలయంలో గురువారం రాత్రి గుప్తనిధుల తవ్వకాలకు యత్నించిన సంఘటన చోటు




చేసుకున్నది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు, చుట్టుపక్కల రైతులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని దుండగులు శివాలయంలో గర్భగుడికి ముందున్న వరండాలో ఉన్న రాతిచక్ర శిలాఫలకాన్ని పెకిలించేందుకు ప్రయత్నించారని తెలిపారు. రాతి శిలాఫలకం కింద బంగారు నిధులు ఉంటాయని భావించి రాతిశిల పలకాన్ని కాల్చి పగలగొట్టేందుకు రసాయన పదార్థాలతో మంటలు పెట్టి ఉంటారని తెలిపారు. శివాలయం ప్రధాన ద్వారాల వద్ద వివిధ రకాలుగా క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు ఉన్నాయని, అదేవిధంగా గుడి గోపురానికి ఉన్న శివలింగం కనిపించకుండా తెల్లని గుడ్డతో కట్టారని తెలిపారు. దుండగులు వెంట తెచ్చుకున్న పార, గడ్డపార పాలిథిన్ నల్ల కవర్లు సిమెంటు వంటి వస్తువులు గుడి అవతల వదిలి వెళ్లారని తెలిపారు. గుడిబండ గ్రామ సమీపాన ఉన్న పెద్ద గుడిబండ శివాలయంలో గుప్త నిధుల కోసం గుర్తుతెలియని దుండగులు తవ్వకాలు జరపడం ఇది మూడోసారని గ్రామస్తులు తెలిపారు. పదేళ్ల క్రితం ఒకసారి ఐదేళ్ల క్రితం ఒకసారి ఇప్పుడు ఇలా తవ్వకాలు జరిగాయని తెలిపారు. అయినప్పటికీ దుండగులు గుడి శిల్పాలలో రాతి స్తంభాలను పగలగొట్టడం వరకే చేశారని ఇలా చేయడంతో బాగు చేసుకోవడానికి తాము ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా పెద్ద



గుడిబండ శివాలయంలో తవ్వకాలకు పాల్పడిన గుర్తుతెలియని దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని పోలీసు అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గుడికి రక్షణగా చుట్టూ సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ : డీఈఓ

కందనూలు : జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతుందని డీఈఓ గోవిందరాజులు తెలిపారు. శుక్రవారం సాయంత్రానికి దీర్ఘకాలికంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల స్థానాలను ఖాళీల జాబితాలో ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 2008 మంది ఉపాధ్యాయులు బదిలీలకు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. సెప్టెంబరు 3 నుంచి అక్టోబరు 3లోపు బదిలీ ప్రకియ పూర్తి చేసే విధంగా షెడ్యూల్ వచ్చిందన్నారు. ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం ఈ నెల 3 నుంచి 5 వరకు గడువు ఇచ్చారని, మూడు రోజుల పాటు ఆన్‌లైన్ చేసుకున్న ఉపాధ్యాయుల బదిలీల దరఖాస్తు హర్డ్ కాపీలను పరిశీలించి జాబితా రూపొందించారు. శుక్రవారం ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన సీనియారిటీ జాబితా డీఈవో వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నట్లు, తెలిపారు. గజిటెడ్ హెచ్ఎంలకు సంబంధించిన జాబితాను ఆర్‌జేడీ వెబ్‌సైట్‌లో పొందుపరిచి అందరు ఉపాధ్యాయులు చుసుకునేలా డీఈవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. 10, 11వ తేదీలలో జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తారమన్నారు. 12న ఫైనల్ జాబితా అందుబాటులో ఉంచుతామన్నారు. అనంతరం గజిటెడ్ హెచ్ఎంల బదిలీలు, పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్ బదిలీలు, పదోన్నతులు, ఎస్‌జీటీల బదిలీలు, పదోన్నతులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఒకే ఉన్నత పాఠశాలలో ఐదేళు సర్వీస్ పూర్తి చేసిన గజిటెడ్ హెచ్ఎంలు, ఒకే పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన ఉపాధ్యాయులు తప్పని సరిగా బదిలీ కావాల్సి ఉంటుందన్నారు. మూడేళ్లలోపు సర్వీస్ ఉన్నవారు బదిలీ తప్పని సరిగా



కోరుకుంటే తప్ప బదిలీ అవుతారని తెలిపారు. లేకుంటే వారికి మినాహాయింపునిచ్చిందన్నారు. ప్రస్తుతం దీర్ఘకాలికంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు మాత్రం తప్పని సరిగా బదిలీ కావాల్సిందేనన్నారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో ఇబ్బందులు రాకుండా జాగ్రత్తగా, సీనియారిటీ జాబితా తయారు చేసిన జాబితాను శుక్రవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో ఉంచుతామన్నారు. ఇందులో అభ్యంతరాలు ఉంటే తెలిపేందుకు అవకాశం ఇస్తామని, అ తర్వాత సీనియారిటీ జాబితా తయారు చేసి పారదర్శకంగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేస్తామని డీఈఓ గోవిందరాజులు తెలిపారు.

గణాంకాధికారిగా మర్పల్లి మధుసూదన్ రెడ్డి



కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అకౌంట్స్ అధికారిగా మర్పల్లి మధుసూదన్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ గణాంకాధికారిగా (అకౌంట్ ఆఫీసర్) విధులు నిర్వహిస్తున్న ఈయనకు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అకౌంట్స్ అధికారిగా బదిలీ చేస్తూ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా జిల్లాకు విడుదలైన నిధులను సక్రమంగా వినియోగించేలా కృషి చేస్తానని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ గణాంకా ధికారిగా పనిచేసిన ఈశ్వరప్ప మహబూబ్‌నగర్ జిల్లా ట్రెజరీ కార్యాలయానికి ఇటీవలే బదిలీ అయ్యారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

కొల్లాపూర్ రూరల్ : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రగతిశీల పరిపాలనకు ఆకర్షితులై ఎమ్మెల్యేకే మా మద్దతు అంటూ కొల్లాపూర్ మండలం యన్మన్ బెట్ల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు దొండాయిపల్లి రాముడు, 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తోందన్నారు. కొల్లాపూర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అందరం కలిసికట్టుగా బీఆర్ఎస్ కోసం పనిచేయాలన్నారు. కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధే మన అందరి ధ్యేయం, లక్ష్యమని అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ నాయకులు రంగినేని అభిలాష్ రావు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

భారత్ జోడో యాత్రకు సంఘీభావ ర్యాలీ

కొల్లాపూర్ : రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర నిర్వహించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పిలుపుమేరకు శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలో తాలూకా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కాటం మౌలాలి, యూత్ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు కేతూరి రంగస్వామి పాల్గొన్నారు.


నిత్యావసర సరుకులు అందజేత

కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని మాచినేనిపల్లి గ్రామానికి చెందిన చిటికెల చిన్నయ్య అనారోగ్యంతో మరణించటంతో ఆ కుటుంబ దయనియమైన పరిస్థితి విని గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి ముందుకొచ్చి వారి దశదిన కర్మకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు సహాయం చేశారు.

ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలి


కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో గల యన్మన్ బెట్ల గ్రామపంచాయతీలో ఉన్న తెల్ల పలుగు తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని శుక్రవారం కొల్లాపూర్ మండల బీఎస్పీ బృందం ఆధ్వర్యంలో తండాను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75ఏండ్లు దాటిన అభివృద్ధికి ఆమడ దూరంలో ఈ తండా ఉందన్నారు. కనీసం బస్సు సౌకర్యం కూడా లేదని, అదేవిధంగా మా నిధులు మాకు కేటాయిస్తే మా తండాన్ని మేమే అభివృద్ధి చేసుకుంటామని తండా వాసులు బీఎస్పీ బృందంతో విన్నవించారన్నారు. ఏ చిన్న అవసరం వచ్చిన ఎన్మన్ బెట్ల గ్రామానికి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చౌకధర దుకాణం కూడా ఎన్మన్ బెట్ల లోనే ఉందని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ కొల్లాపూర్ మండల అధ్యక్షులు పోతుగంటి బాలకృష్ణుడు, కోళ్ల రాముడు, కోళ్ల గోపాల్, వెంకటస్వామి, తండా వాసులు పాల్గొన్నారు.

'బీసీలను నిర్లక్ష్యం చేసే పార్టీలను వదిలే లేదు'



కల్వకుర్తి : రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు సముచిత స్థానం కల్పించని పార్టీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని బీసీ సంక్షేమ సంఘం జనసైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం మహేశ్వర్ గౌడ్ అన్నారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10న హైదరాబాదులో జరిగే బీసీ సింహ గర్జన బహిరంగ సభను జయప్రదం చేసి బీసీల సత్తా చాటాలని కోరారు. సమాజంలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు అసెంబ్లీ ఎన్నికలలో కేవలం 10శాతం టికెట్లు కేటాయించి నాయకులు చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. 50శాతం టికెట్లు ఇచ్చిన వారికే ఎన్నికలలో బీసీలు మద్దతు తెలిపాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు రమేష్ బాబు, సురేష్ గౌడ్, రామ్‌సాగర్, శివప్రసాద్, రవి గౌడు, సతీష్‌కుమార్, గుండాల యాదవ్, వీరస్వామి, రవి గౌడ్ పాల్గొన్నారు.

సమయపాలన పాటించని టీచర్లపై చర్య తీసుకోవాలి



పదర : ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పదర మండల ఎస్ఎస్‌యూఐ అధ్యక్షులు ఖాజా తెలిపారు. మండల కేంద్రంలోని శుక్రవారం ఖాజా విలేకరులతో మాట్లా డుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు పాఠశాలకు సమయపాలన పాటించకుండా విద్యార్థులపై శ్రద్ధ పెట్టకుండా వ్యవహరిస్తూ వారి స్టాఫ్ రూమ్‌లో కూర్చొని ముచ్చటి స్తున్నారన్నారు. గతంలో ఈ విషయంపై నాయకులమంతా కలిసి పాఠశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడిన వారి వ్యవహార శైలి మారలేదన్నారు. గతంలో పదర పాఠశాల అంటే ఉమ్మడి జిల్లాలోనే మొదటి స్థానంలో ఉండేది. ఇప్పుడు మాత్రం కిందిస్థాయికి వచ్చిందన్నారు. పాఠశాల లోని హెచ్ఎం ఎవరో ఇంతవరకు మా గ్రామస్తులకు తెలవదన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత లేకుండా ఇస్తున్నార ని అది కూడా పట్టించుకోకుండా గాలికి వదిలేశారన్నారు. ఈ విషయాలపై పాఠశాలకు పలుసార్లు చెప్పి వచ్చినా ఎలాంటి మార్పు రాలేదన్నారు. మళ్లీ ఇదేవిధంగా వ్యవహరిస్తే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్ రూ.7600 వెంటనే చెల్లించాలి

- జులై, ఆగస్టు నెలలో పెండింగ్ జీతాలు చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు డిమాండ్



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులందరికీ పెండింగులో ఉన్న ఏరియర్స్ రూ.7600, జూలై, ఆగస్టు నెలలో పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఆఫీసులో మేనేజర్ వనితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.ఆంజనేయులు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్, జీతం బకాయిలు చెల్లించకుంటే సోమవారం నుండి విధులు బహిష్కరించి కార్మికులు నిరవధిక సమ్మె చేస్తారని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పర్మినెంట్ చేయాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యాన్ని రూ.10లక్షలు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు ఎవరైనా కార్మికుడు చనిపోతే దహన సంస్కారాలకు రూ.30వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుల ముందు ధర్నా కార్యక్రమాలు చేయాలని సంఘం పిలుపునిచ్చిందన్నారు. ఈనెల 30వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు పండుగ సెలవులు, ఆదివారం సెలవులు, మహిళలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ఎవరైనా కార్మికులు రెండు, మూడు రోజులు పనిలోకి రాకుంటే హాజరు వేయాలని అధికారులకు తెలిపారు. పై డిమాండ్లు నెరవేర్చకుంటే సెప్టెంబర్ 30వ తేది తర్వాత కార్మికులు పర్మినెంట్ కొరకు, జీతం రూ.26వేల కొరకు పెద్దఎత్తున పోరాటం చేస్తారని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్టుగా రూ.21వేల జీతాన్ని అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్, మున్సిపాలిటీ కార్మికులు సాయిలు, పాండు, వెంకటయ్య, నడింపల్లి వెంకటయ్య, గంగయ్య హుస్సేన్, శంకర్, మహిళా కార్మికులు కృష్ణమ్మ, బాలమ్మ, భోగమ్మ, చంద్రమ్మ, నడింపల్లి కృష్ణమ్మ, బాలమ్మ, సక్కమ్మ సుగుణమ్మ పాల్గొన్నారు.

విద్యార్థినీలకు షీ టీమ్ అవగాహన

నవతెలంగాణ-బల్మూరు

విద్యార్థినీలకు, మహిళలకు జిల్లా షీ టీమ్ అండగా ఉంటుందని జిల్లా షీ టీమ్ ఇన్‌ఛార్జి పద్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల ఉన్నత పాఠశాల, కళాశాలలో విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, సామర్థ్యంతో ముందుకు సాగాలని విద్యార్థినిలకు మహిళ చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. అత్యవసర సమయాలలో డయల్ 100 ఫోన్ చేయాలని తెలిపారు. ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లపై వివరించారు. విద్యార్థినిలు క్రమశిక్షణ, సామర్థ్యం, పాజిటివ్ ఆలోచనలతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా ఏర్పరుచుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థినులు ఆపద సమయంలో డయల్ 100, జిల్లా షీ టీమ్ వాట్సప్ నెంబర్ 8712657676 ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఎలాంటి వేధింపులకి గురైనా అమ్మాయిలు మౌనంగా భరించవద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీమ్‌ని సంప్రదించాలని కోరారు. నేటి కాలంలో బాల బాలికలపై, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో ఏదైనా సమస్యను మౌనంగా



భరించకుండా ముందుకు వచ్చి షీ టీమ్‌ను సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. విద్యార్థులు, యువతి, యువకులు సైబర్ క్రైమ్ బారిన పడకుండా, అందరికి సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మిత్రులకు, కుటుంబ సభ్యులకు, సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. మీరు సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయినట్లుగా గుర్తిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు, డయల్ 100కి సమాచారం అందిస్తే వీలైనంత వరకు మీ డబ్బులు మీకు వస్తాయన్నారు. కార్యక్రమంలో, షీ టీమ్ సిబ్బంది పద్మ, వెంకట్ నాయక్, పాఠశాల ఎస్ఓ లలిత, హ్యూమన్ హబ్ సునిత, చైల్డ్ హెల్ప్ లైన్ నుంచి ప్రమీల, విద్యార్థినిలు పాల్గొన్నారు.

'బొడ్రాయి ఊరేగింపులో దళితులపై దాడి అమానుషం'



నవతెలంగాణ-తాడూర్

హైదరాబాద్ నడిబొడ్డు దగ్గరలో గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగ సందర్భం గా బోనాల ఊరేగింపులో దళితుల బోనాలు పాల్గొంటే అగ్రవర్ణాల వారు దాడికి ప్రయత్నిస్తే ప్రజా ప్రతినిధులు దళితుల బోనాలను వెనక్కి పంపించడం విడ్డూరమని కొమ్ము భరత్ అన్నారు. ఈ ఘటనను వ్యతిరేకిస్తూ తాడూ రు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొమ్ము భరత్ మాట్లాడు తూ హైదరాబాద్ నడిబొడ్డునే దళితుల పట్ల వివక్షత, అంటరానితనం దాడులు పరిస్థితి ఇలా ఉంటే ఇక గ్రామీణ ప్రాంతాల్లో దళితుల పట్ల వివక్షత పరిస్థితి, అంటరానితనం, దాడుల గూర్చి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. దళితులు ఉత్సవం నుండి వెనక్కి తిరిగి వచ్చి ఎవరి ఇంటి దగ్గర వారు ఉండగా కర్రలు, రాళ్లతో దాడి చేసి కొట్టడం అమానుషమన్నారు. దాడికి పాల్పడిన వారిపై అట్రాసిటీ కేసు, క్రిమినల్ కేసు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఒక భావాన్ని వ్యక్తం చేస్తే దానికి ప్రతిభావం వ్యక్తం చేయకుండా తల నరికితే 10కోట్లని ప్రకటించిన పరమాంస స్వామీజీని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మం అంటే మన ధర్మం అని అది రాజ్యాంగానికి వ్యతిరేకం అయిందని, కులం కట్టుబాట్లను పనికిమాలిన ఆచారాల సాంప్రదాయాల పేరిట వివక్షత కొనసాగింపుకు సనాతన ధర్మం కారణంగా దాన్ని పేర్కొనవచ్చన్నారు. ఎన్నికలవేళ మత కుల వైశమ్యాలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని బీజేపీ, సంఘ పరివార్ శక్తులు కుట్రలు పన్నుతున్నాయన్నారు. ప్రభుత్వానికి దళితుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వివక్షతకు వ్యతిరేకంగా పెద్ద క్యాంపియన్ నిర్వహించాల న్నారు. ప్రజా ప్రతినిధులు ఆయా వారి ప్రాంతాల్లో దళితుల వాడల్లో తిరిగి వారి సమస్యలు తెలుసుకొని వారి పట్ల ఉన్న వివేక్షిత కొనసాగింపును నిర్మూలించాలన్నారు. మణిపూర్‌లో నగ్నంగా ఊరేగిస్తే 245మందిని హత్య చేస్తే పెదవి విప్పని ప్రధాని మోడీ, అమిత్ షా, పరమాంస స్వామీజీ వ్యాఖ్యలను ఖండిస్తూ వ్యాఖ్యానించిన తమిళనాడు మంత్రి ఉదయనిది స్టాలిన్ వ్యాఖ్యల పట్ల స్పందించడం సిగ్గుచేటన్నారు. మత, కుల ఉన్మాద శక్తులను ఓడించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు ఎర్ర మైసన్న, రవి, బాలరాజ్, కాశన్న, వెంకటయ్య, బాలు పాల్గొన్నారు

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ..
బీఆర్ఎస్‌లో చేరిక : ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల : అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో గద్వాల మండలంలోని గోనుపాడు గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్ మాజీద్ , సీనియర్ నాయకులు కోడిగుడ్ల సలాం బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు విజయ్ కుమార్ , బీజేపీ వార్డు మెంబర్ శివకుమార్, లక్ష్మణ్ ప్రకాష్, గోవిందు మహేష్ గౌడు వడ్డే శీను చాకలి తిమ్మప్ప చాకలి జయన్న, పరశు రాముడు హనుమంతు, శ్రీనివాసులు రవి కరుణాకర్‌లతో పాటు మరికొందరుఆ పార్టీని వీడి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దేశంలో, ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, కార్యక్రమాలు ఈ 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఒక సారి సీఎం కేసీఆర్‌ని, తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో పరుష రాముడు, డీకే జయరాముడు, కొత్త బాబు, మైబు, కొత్తపల్లి మస్తాన్, బషీర్ తమ్ముడు మునిర్, ఆటో నబిసాబ్, గరక్క కృష్ణ, బోయ వీరేశ్, మెకానిక్ రాజు. బోయ రామకృష్ణ, కుర్వ హనుమన్న షబ్బీర్ అలీ, అహ్మద్, ఫయాజ్, వడ్డే ఆంజనేయులు , రఫీ దొమ్మరి కృష్ణ వడ్డే నాగేష్ బోయ నాగరాజ్ నర్సింగ్ గౌడ్, విజయ్ కుమార్, పరమన్న శ్రీనివాసులు, రవి ముల్కల, కరుణాకర్, జయన్న, లాజర్ ,పక్కిరన్న,చిట్టిబాబు, వెంకటేష్ ఆటో హనుమన్న ,గంగన్న, మేస్త్రి ఆంజనేయులు,మన్యం, ప్లంబర్ రాము డు, శేఖర్, జమ్మన్న, రామకృష్ణ, శేఖర్, బాబు, సుధాకర్, సవారి, పరమేష్, పెద్ద హనుమంతు, డ్రైవర్ నరసింహులు, శీను వీటు పాటు 100మందికి పైగా ఉన్నారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్,జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు మాజీద్ , ఎంపీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, రమేష్ నాయుడు, కోడిగుడ్ల సలాం, భాస్కర్, జగదీశ్వర్ రెడ్డి, కురుమన్న, వెంకటస్వామి, ఆచారి,నాయకులు , కార్యకర్తలు యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి..



ధరూర్ : తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై.. మండలంలోని గార్లపాడు గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు సల్వా రెడ్డి, కుమ్మరి శివరాజు, కోరి రామన్న ఆ పార్టీని వీడి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుచుటకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితోపాటు మినలన్న బాయిని కృష్ణ, చాకలి ఆంజనేయులు, చాంద్ భాషా, బోయ మహానంది, పూజారి అంజి, కల్లిగేరి రంగన్న, శివరాజు, గురు, మంగళ శ్రీనివాసులు వీరితో పాటు దాదాపుగా 50 మందికి పైగా బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కృష్ణయ్య సార్, బీఆర్ఎస్ నాయకులురమేష్‌నాయుడు,వెంకటన్నగౌడ్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి..

- నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా..
- అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్.వీ.ఎం.అబ్రహం



అయిజ : గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్.వీ.ఎం.అబ్రహం పేర్కొన్నారు. శుక్రవారం అయిజ మండలం మెడికొండ గ్రామంలో రూ. 20 లక్షలతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి , సంక్షేమ పథకాలే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజక వర్గలో బీ ఆర్ ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు.మేడికొండ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్‌ని కోరినట్లు తెలిపారు. పది రోజుల్లో అయిజ వయ మెడికొండ పులికల్ల్ రోడ్ నిర్మాణ పనులు మొదలు పెట్టను న్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక మెజారిటీతో గెలుపొంది ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ కావడం ఖాయ మన్నారు. సీఎం కేసీఆర్ కృషితో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.విద్య వైద్యం, సాగు కే మొదటి ప్రాధాన్యత.. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని మతాల వారికి సమన్వయం చేస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. ఎమ్మెల్యేకు లక్ష్మీకాంతరావు ఆధ్వర్యంలో అయిజ నుంచి భారీ ర్యాలీతో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల కు మంచి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగు తున్నది అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అంద జేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పిం చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీ ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జీ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



అయిజ : అయిజ మున్సిపాల్టీలోని పెద్ద వాగుపై నిర్మిస్తున్న హై లెవల్ బ్రిడ్జీ నిర్మాణ పనులను అలం పూర్ ఎమ్మెల్యే డాక్టర్. వీ.ఎం. అబ్రహం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిడ్జీ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాలని అన్నారు. అలాగే త్వరగతిన పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు , బీ ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన



ఉండవల్లి : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీఎంజిల్లా కమిటీ సభ్యులు జే. రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మాన వపాడు మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఉపాధి అవకాశాలు కోల్పోయి నిరుద్యోగ సమస్య తీవ్రమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరిగి సామాన్య , మధ్యతరగతి ప్రజలు జీవనం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని ప్రజల సంక్షే మం, అభివృద్ధి కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో సీపీ(ఐ)ఎం నాయకులు మద్దిలేటి , వెంకటేశ్వర్లు , మాలిక్ భాష, హమాలీలు,ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ అర్హత పరీక్షకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ నెల 15న నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శుక్రవారం ఐ డీ ఓ సీ కాన్ఫరెన్స్ హాల్లో విద్య, వైద్యశాఖ అధికారులతో టెట్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 34 పరీక్ష కేంద్రాలలో 13255 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. మొదటి పేపర్ ఉదయం 9:30 నుంచి 12 గంటల వరకు, రెండవ పేపర్ 2.30 నుంచి 5 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తాగునీరు, మరుగుదొడ్లు ,విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల్లో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఉదయం 8:30 వరకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉండాలని 9 గంటల లోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్లు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష పూర్తయ్యే వరకు బందోబస్తు నిర్వహించి ఓఎంఆర్ పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుంచి హైదరాబాద్ చేర్చే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఆశా వర్కర్లు ,ఏఎన్ఎంలు మెడికల్ కిట్స్ తో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు.ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా టెట్ పరీక్షలు నిర్వహించేలా రెవెన్యూ, విద్య, వైద్య, పోలీసు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, డీఈఓ సిరాజుద్దీన్, శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్వో సిద్ధప్ప, ఆర్‌డీ ఓ చంద్రకళ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కేంద్రాల్లో అన్నీ ఏర్పాట్లు చేయాలి ..

త్వరలో జరుగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో పంచాయతీరాజ్ ఈ.ఈ .డీ.ఈ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంపు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ తదితర సదుపాయాలు పరిశీలించి లేని చోట వాటిని వెంటనే పూర్తి చేయించాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చేపట్టిన పనులు వేగవంతం చేయాలన్నారు. గ్రామాలలో చేపట్టిన సీసీ రోడ్లు పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పనులు పెండింగ్ ఉన్నవో అక్కడ మేజర్, మైనర్ రిపేరు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్ ఆర్ ఈ జీఎస్ పనులు ఎంత వరకు వచ్చాయని మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ వారీగా పనులు పూర్తి చేసి ఆన్లైన్ రికార్డు నమోదు చేయాలన్నారు. జిల్లాలోని పాఠశాలలో పెండింగ్ పనులను పర్యవేక్షించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్, పీఆర్ ఈ ఈ ఆంజనేయులు, డీఈలు , ఏ ఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



పొగాకు నియంత్రణకు చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో పొగాకు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్సు హాలులో పొగాకు, బీడీ సిగరెట్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లి దండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండేలా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అన్నారు. పొగాకు వాడడం వలన కలిగే నష్టాలను మరియు పొగాకు వల్ల వచ్చే క్యాన్సర్ ల గురించి అవగాహన కలిపించాలని, గుట్కా, బీడీ, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు చెడు అలవాట్ల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. బహిరంగ స్థలాల్లో పొగ త్రాగరాదని, పొగాకు కు సంబంధించిన ఉత్పతులపై ప్రచారం నిషేధం అని, విద్యాలయాలకు దూరంలో పొగాకు సంబంధించినవి అమ్మరాదు, సేవించ రాదని, స్కూల్ కు దగ్గర ఉన్న కిరాణా, పాన్ షాపులను తనిఖీ చేయాలని, అక్కడ సిగరెట్, పొగాకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అవసరమైన ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను పోలీస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని, మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం, యాక్ట్ పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, ఆర్డీవో చంద్ర కళ , ట్రాన్స్పోర్ట్ అధికారి పురుసోతం రెడ్డి, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సిద్దప్ప, రామస్వామి, సిబంది , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ నమోదుకు శ్రీకారం చుట్టాలి : అదనపు కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ డీఓ సీ కార్యాల యంలో గద్వాల్ మండలం బీఎల్వోలు, సూపర్వైజర్లతో అవగాహన ఓటర్ నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫారం - 6 ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. గద్వాల మండల కేంద్రాలలో ఎంతమంది కొత్త ఓటరు గా నమోదు చేసుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీఎల్వోలు ,సూపర్వైజర్లు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఫారం-6 ద్వారా ఓటర్లుగా నమోదుచేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు.. చేర్పులు ఉంటే ఫారం -7 ,8 ద్వారా వాటిని మార్చాలన్నారు. ఎవరైనా ఓటరు మరణిస్తే వారి డెత్ సర్టిఫికెట్ తీసుకొని జాబితా నుంచి వారి పేర్లను తొలగించాలన్నారు. మండలంలో ఎంతమంది ఓటర్ నమోదు అయ్యారో, ఎంత మందిని తొలగించారో పూర్తి స్థాయిలో నివేదిక ఏరోజుకారోజు పంపాలన్నారు.డూప్లికేట్ ఓటర్లు ఉంటే తొలగించాలన్నారు. డూప్లికేట్ ఓటర్లు లేరని సంతకం చేసి సర్టిఫికెట్ ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇంటి నెంబర్ లేనిచో మార్పించాలని తెలిపారు. ఇప్పటివరకు ఎన్ని ఫామ్స్ వచ్చాయి, ఇంకా ఎన్ని రావలసి ఉంది , వచ్చిన వాటిని ఏరోజు కారోజు అప్‌లోడ్ చేయలన్నారు. ఓటరు కార్డు ఉండి జాబితాలో పేరు లేని వారు, మరణించిన వారి పేరు తొలగింపు, చిరునామా మార్పు, అలాగే అక్టోబర్ 01, 2023 నాటికి 18ఏళ్లు నిండిన వారు ఈ నెల 19లోగా సంబంధిత ఫారాలను జతపరిచి పోలింగ్ కేంద్రాలు, తహసీల్దార్ల కార్యాలయాలలో సమర్పించాలని కోరారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ చంద్రకళ,తహసీల్దార్ నరేందర్, నాయబ్ తహసీల్దార్ విజయ్, ఆర్ ఐ వెంకటేశ్వర్ రెడ్డి, బీఎల్వోలు, సూపర్‌వైజర్లు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఓటు విలువ తెలుసుకో.. స్థానికులకు బాట వేసుకో..

- పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు తిరుమలేష్



మల్దకల్ : మండల కేంద్రంలో "ఓటు విలువ తెలుసుకో స్థానికులకు బాట వేసుకో అనే పీడీఎస్‌యూ గంజిపేట రాజు పేరు మీద ముద్రించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భ ంగా తిరుమలేష్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నాన్ లోకల్ వారు గద్వాల నియోజకవర్గంనకు వచ్చి యువకులను తమ వెంట తిప్పుకుంటు యువసేనల పేరుతో భజన సేవలుగా మని, మద్యం. విందుల ప్రలోభాలకు గురిచేసి ప్రచార కార్యకర్తలుగా వాడుతున్నారన్నారు. యువకులు అలాంటి ప్రలోభాలకు లొంగకుండ స్థానిక గద్వాల నియోజక వర్గానికి చెందిన ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించే గొంతులను అభివృద్ధి పరిచే వారి తరఫున నిలబడాలని కోరారు. గద్వాల నియోజక వర్గానికి వలస వచ్చి ఎన్నికల వేళ ఆయా యువతరంపై దృష్టి పెట్టినారు. గ్రామాల్లో యువకులు ఏర్పాటు చేసుకున్న యువజన సంఘాలకు క్రికెట్ కిట్లు, డబ్బు, మద్యం, విందులు ఎరచూపి భజనచేసే భజన సేనలుగా మారుస్తూ యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నారన్నారు.. వలసదారులు ఓట్లకోసం వస్తున్న నేపథ్యంలో చదువుకున్న యువకులు జోగుళాంబ గద్వాల జిల్లా సాధన ఉద్యమంలో, గద్వాలకు మెడికల్ కళాశాల సాధన పోరాట ఉద్యమంలో గద్వాల నియోజక వర్గం ప్రజల గొప్పతనం వంటి ఉద్యమంలో ఈ వలసదారులు ఎక్కడున్నట్లు అని ప్రశ్నించారు. గద్వాల నియోజక వర్గా నికి చెందినవారే ప్రజల సంక్షేమానికి పాటుపడి అభివృద్ధి దిశగా అడుగులు వేసే నాయకత్వానికి అండగా నిలువాలని, నిజాయితీగా స్థానిక నిజాయితీపరులకు ఎన్నికల్లో ఓటు వేయాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమంలో,జోగుళాంబ గద్వాల జిల్లా ఉద్యమంలో మరే ఇతర ఉద్యమంలోనైన నష్టపోయింది.. ముఖ్యంగా గద్వాల నియోజక వర్గ ప్రజలే నన్నారు. వేరే నియోజకవర్గానికి చెందిని వారిని మన ప్రాంతంవారే మన నియోజకవర్గానికి ఆహ్వానించి గద్వాల నియోజకవర్గాన్ని వలసదారులకు అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ప్రశించిన స్థానికులను బహుజన, బీసీ.వాదం ముసుగులో వుండి, స్థానికులను తీవ్రమైన హేళనలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇలాంటి విధానాలను ఎండగట్టడానికి గద్వాల ప్రజలు సిద్ధంగా ఉండాలని విద్యార్థి, నిరుద్యోగులుకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి, గోపాల్, శివ, నాని, మహేంద్ర, రాజు, విష్ణు, సురేందర్, తిరుమల్, శివలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గం.. రాజ మార్గం : ఎస్ఐ



గట్టు : కక్షలు, తగాదాలకు వెళ్లకుండా రాజీ మార్గంలో రాజ మార్గాన్ని అనుసరించాలని గట్టు మండల ఎస్సై నందికర్ మండల ప్రజలకు సూచించారు. శనివారం జిల్లా కోర్టు సమూదాయంలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ పడే కేసులను పరిష్కార నిమిత్తమై శుక్రవారం తన పోలీస్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇద్దరు కొట్లాడితే ఒక్కరే గెలుస్తారు, రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారని అన్నారు. రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్ కేసులతో పాటు, భూ తగాదా, చిట్ ఫండ్,రోడ్డు ప్రమాదాలు, వివాహ, కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులు, డ్రంకన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని వివరించారు. వివాదాలు అనేవి జీవిత కాలం కొనసాగుతాయని, జీవితంలో వివిధ కేసులతో న్యాయ స్థానాల చుట్టూ తిరుగుతూ, డబ్బు, సమయం వృధా చేసుకుంటూ మనస్తాపంతో భయంభయంగా గడపడం కంటే లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడి కేసులను రాజీ మార్గాన పరిష్కరించుకోని ప్రశాంత జీవనం కొనసాగించాలని సూచించారు.

ఓటుహక్కుపై అవగాహన ఉండాలి

- తహసీల్దార్ జయంతి



ఉండవల్లి : ఓటుహక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ జయంతి సూచించారు. శుక్రవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో అధికారులు , బీఎల్వోలు ఓటర్లు కరపత్రాల ద్వారా వాడవాడనా ప్రచారం చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. అంబేద్కర్ నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఓటుహక్కును ఓటర్లు నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్వోలు, స్థానిక అధికారులు మండల అధికారులు పాల్గొన్నారు.

మెడిసిన్‌లో మెరిసిన హిందూశ్రీ



ధరూర్ : ఇటీవల వెలువడిన నీట్ పరీక్ష ఫలితాల్లో ధరూర్ గ్రామానికి చెందిన రజక జానకి డాక్టర్ సీ. శ్రీనివాసులు రజక సంఘం మండల అధ్యక్షుడు దంపతుల కుమార్తె హిందూశ్రీ ఎంబీబీఎస్‌లో ఏ క్యాట్ ఫస్ట్ రౌండ్ లోనే ప్రతిమ మెడికల్ కాలేజ్ వరంగల్‌లో సీటును సాధించింది. శుక్రవారం రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎంబీబీ ఎస్‌లో సీటు సాధించిన హిందూశ్రీని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ వైద్య విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. సామాన్య రజక కుటుంబంలో పుట్టి వైద్య విద్యలో రాణించడం గర్వకారణం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రజక నర్సింలు, ఉపాధ్యక్షుడు టైలర్ అంజి, ఉప సర్పంచ్ సవరన్న, రజక సంఘం నాయకులు నాగరాజు, రామకృష్ణ ములకలపల్లి నరసింహులు, తిమ్మప్ప, కుచినెర్ల నర్సింలు, మన్నెంకొండ, గోపాల్, గట్టు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఘన సన్మానం

మల్దకల్ : మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ భీష్మాచారి కూతురు ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా శుక్రవారం విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. మంచిగా చదువుకొని ఎంబీబీఎస్ పూర్తి చేసు కుని, పేదప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గ్రామానికి తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మార్నింగ్ వాకర్స్ టీచర్ మునిప్ప, విలేకర్ మనోహర్, రాఘవేంద్ర గౌడ్, బీటి నాయుడు, నరేందర్ గౌడ్, క్యామ శివకుమార్, కంసల్ కృష్ణ, మల్దకల్ ఎల్ఐసి మెడికల్ రాజు, మొర్రి తిమ్మప్ప, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు సకాలంలో బియ్యం అందించాలి : తహసీల్దార్



తిమ్మాజిపేట : గ్రామాలలో ప్రజలకు సకాలంలో రేషన్ బియ్యం అందించాలని తహసీల్దార్ జేకే మోహన్ చౌకధర దుకాణం డీలర్లకు సూచించారు. మండల కేంద్రం తిమ్మాజిపేట లోని తహసీల్దార్ కార్యాల యంలో వివిధ గ్రామాలకు చెందిన చౌకధర దుకాణం డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డీలర్లను ఉద్దేశించి మాట్లాడారు. స్టాక్ పాయింట్ నుంచి బియ్యం రాగానే చౌకదూర దుకాణం వద్ద రేషన్ బియ్యం అందుబాటులో ఉన్న విషయాన్ని బోర్డుపై రాయాలని సూచించారు. డీలర్లు అందుబాటులో ఉండి బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పవన్ కుమార్, మురళి, డీలర్ల సంఘం అధ్యక్షులు నరసింహ, నాయకులు వెంకటస్వామి, కృష్ణారెడ్డి, జుంపాల్, రామకృష్ణ రాందేవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుష్మకు కుసుమ ధర్మన్న యువ సాహిత్య పురస్కారం



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా మక్తల్ నివాసి సుష్మకు కుసుమ ధర్మన్న కళాపీఠం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన కుసుమ ధర్మన్న యువ సాహిత్య ప్రతిభా పురస్కారాన్ని గురువారం రవీంద్రభారతిలో సుప్రసిద్ధ కవి, సినీ గీత రచయిత, దర్శకులు డా.వడ్డేపల్లి కృష్ణ సాహితీవేత్త, విమర్శకులు ఏనుగు నర్సింహారెడ్డి,కుసుమ ధర్మన కళాపీఠం వ్యవస్థాపకురాలు డా.రాధ కుసుమ చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రం, నగదు రు.5,116 అందుకున్నారు. కవయిత్రి సుష్మను సత్కరించి జాతీయ స్థాయి పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా కవయిత్రి సుష్మ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తనకు ఉత్తమ ప్రతిభ అవార్డు లభించిండం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఉత్సహంగా కవయిత్రిగా సమాజాన్ని చైతన్య పర్చేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుసుమ ధర్మన కళాపీఠం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

- సీపీ(ఐ)ఎం దామరగిద్ద మండల కార్యదర్శి గోపాల్



నారాయణపేటటౌన్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాల కారణంగా రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసరవస్తుల ధరలు తగ్గించాలని సీపీ(ఐ)ఎం దామరగిద్ద మండల కార్యదర్శి ఉడుమలగిద్ద గోపాల్ డిమాండ్ చేశారు. సీపీ(ఐ)ఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు.. శుక్రవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలకేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై పెను భారం మోపుతుందన్నాదని ఆవేదన వ్యక్తం చేశారు. సంపన్నులకు కొమ్ముకాసే విధానాలు అవలంభి స్తుండటంతో దేశంలో రోజురోజుకు పెట్రోల్, డీజిల్ , వంటగ్యాస్ ధరలు పెరిగాయన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజా వ్యతిరేక విధానాలు విడనా డాలని హెచ్చరించారు. మరోపక్క దేశంలో మతాలు, కులాల మధ్య ఘర్షణ, ప్రాంతాల మధ్య ఘర్షణలు దేశంలో రోజురోజుకు అలాజడులు నిత్యాకృత్య మయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం విధానాలు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో బీజేపీని ప్రజలు సాగనంపడం ఖాయంఅని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం మండల నాయకులు జోషి, మహ్మద్ అలీ, అరుణ్, ప్రకాష్, నర్సింహా, కేవీపీస్ జిల్లా కార్యదర్శి హనుమంతు, మల్లేష్, పకీరప్ప, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా కోయిల్‌సాగర్ రోడ్డు

- సీపీఐ ఆధ్వర్యంలో వరినాట్లు వేసి నిరసన



ధన్వాడ : కోయిల్‌సాగర్ రోడ్డుపైనే వరినాట్లు వేసి సీపీఐ నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలోని కోయిల్ సాగర్ కు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. దీంతో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ.వెంకటేష్ ఆధ్వర్యంలో వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా లోని లాల్కోట చౌరస్తా నుంచి కోయిల్ సాగర్ కు వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పూసలపాడు, గోటూర్, కొండ్రోనిపల్లి, గుంతలమయం కావడంతో తదితర గ్రామాలకు ఈ రహదారిపై వెళ్లేందుకు వాహనాదారులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. పలుమార్లు జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని వాపోయారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి లాల్కోట నుంచి కోయిల్ సాగర్ వెళ్లే రహదారి కి మరమ్మతుల పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండన్న, బాలకృష్ణయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

కళాకారిణికి ఘన సన్మానం



ఊట్కూర్ : మండల కేంద్రంలోని డ్వాక్రా భవనంలో సీమ దసరా సిన్నొడ పాట పాడిన కళాకారిణి ఉషాని ఓ ఎం ఐ ఎఫ్ సంస్థ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఓఎంఐఎఫ్ జిల్లా సమన్వయ కార్యకర్త హాజమ్మ మాట్లాడుతూ (ఉసేనమ్మ) ఉషా పెద్దజాత్రంలో ఓ ఎం ఐ ఎఫ్ గ్రామ కమిటీ సభ్యులుగా ఉన్నారని పేర్కొన్నారు. సమావేశాలు జరిగే సమయంలో జానపద పాటలు అద్భుతంగా పాడేదని, ఈ క్రమంలో ఉసెనమ్మ సీమ దసరా సిన్నొడ పాట యూట్యూబ్ లో పాడటంతో చాలా హిట్ అయినట్లు తెలిపారు.ఉషనమ్మా కుటుంబాన్ని ప్రభుత్వం ఇల్లు, భూమి, జీవనోపాధి కల్పించి కుటుంబానికి చేయూత అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంత జానపద పాటలు పాడుతున్న ఉషనమ్మ ను ప్రోతహించాలని, కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు . ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఆశమ్మ , లక్ష్మమ్మ, వినియోగ దారుల ఫోరం జిల్లా అధ్యక్షులు బాలరాజు , సామాజిక కార్యకర్త కే. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల ఎంపిక



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఖేలో ఇండియా అథ్లెటిక్స్ సెంటర్ కోసం క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఈ ఎంపికకు జిల్లా లోని 16 సంవత్సరాల లోపు విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి 70 మంది హాజరయ్యారు. వీరిలో 5 గురికి శారీరక పరీక్షలు నిర్వహించి ఎంపిక చేశారు. ఎంపికైన వారికి రోజు ఉదయం సాయంత్రం అథ్లెటిక్స్ లో కోచ్ ద్వారా కోచింగ్ ఇవ్వనున్నారు. వీరికి జిల్లా కేంద్రంలో వసతి, పాఠశాల సదుపాయం కల్పిస్తామని జిల్లా యువజన, క్రీడల అధికారి ఎస్. వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యుఓ వేణుగోపాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ క్రీడల్లో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. బాలికలను ప్రోత్సహించాడానికి త్వరలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ నర్సింహులు, రత్నయ్య, అనంతసేన, రమణ, సాయినాథ్, వెంకటప్ప, విష్ణు, రామకృష్ణారెడ్డి, అక్తర్ పాషా, ఈశ్వర్, శ్రీవాణి, రఘు, భీమ్ రెడ్డి, కోచ్ హారిక, భరత్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రామరెడ్డి



ఊట్కూర్ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా గౌరవ అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి కోరారు. శుక్రవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. పింఛన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యా లు కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ వయసు 60 సంవత్సరాలు నిర్ణయించాలని పేర్కొన్నారు. ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షలు చెల్లించాలని గత నిబంధనలు ప్రకారం ఎస్ఎస్సీ అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యువిటీ చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10 లక్షలు , హెల్పర్లకు ఐదు లక్షలు చెల్లించాలని కోరారు. 2017 నుంచి టీ ఏ , డీఏ, ఇంక్రిమెంట్ , ఇంచార్జ్ అలవెన్స్ బకాయిలు మొత్తం చెల్లించాలన్నారు.ఇందుకు సరిపడ బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయాలని సూచించారు.

ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పిల్ల లకు రూ. 1.15 పైసలు నుంచి రూ .5 లకు , గర్భిణులు, బాలింతలకు రూ.2.40పైసల నుంచి రూ.10 లకు పెంచా లని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు డబుల్ సిలిండర్ ఇవ్వాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాలకు ఈవెంట్స్ ఇచ్చే డబ్బులు రూ. 250 నుంచి రూ. 2000లకు పెంచాలన్నారు. ఎండా కాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్‌వాడీ కేంద్రా లకు వేసవి సెలవులు ప్రకటించాలని కోరారు.జీవో నెంబర్ 14 .19 .8 .లను వెంటనే సవరించాలని పేర్కొన్నారు. ఐదు సంవత్స రాలలోపు పిల్లలకు చేర్చుకోవద్దని ప్రైవేట్ పాఠశాలలకు ఉత్తర్వులు జారీ చేయాలని సూచిం చారు. సెంటర్ అద్దెలు అంగన్వాడీ టీచర్ల అకౌంట్లోనే వేయాలని, కొలతలతో సంబంధం లేకుండా మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. జీపీఎస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సెప్టెంబర్ 11వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేటీ మండల కన్వీనర్ నారాయణ, తెలంగాణ రైతు సంఘం మండల కన్వీనర్ శివప్ప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మిరెడ్డిపల్లి వాసి రాజేందర్‌కు 'డాక్టరేట్'



నారాయణపేట టౌన్ : గవర్నెన్స్ చేంజింగ్ నేచర్ అఫ్ అడ్మినిస్ట్రేషన్ ఏ స్టడీ ఆఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి అండ్ మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అను అధ్యాయనంకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి నారాయణపేట పేట మండలం అమ్మిరెడ్డి పల్లి గ్రామవాసి కే.రాజేందర్ తండ్రి కిష్టప్ప డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయి, బాలాకర్మికుని నుంచి డాక్టరేటు వరకు ప్రయాణం చేసి కష్టాలతో పేదరికం, అవమానాలతో వెనుకంజ వేయకుండా నిరంతరం నన్ను ప్రేరేపించిన అన్న రెడ్డప్ప ఇచ్చిన ప్రోత్సాహంతో ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసి, ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 18వ ర్యాంకు సాధించి ఐఏఎస్ ఈ ఇనిస్ట్యూట్ అడ్వాన్స్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ లో ఎడ్యుకేషన్ విభాగంలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఉస్మానియా యూని వర్సిటీ నిర్వహించిన పీహెచ్డీ ఎంట్రన్స్ టెస్ట్‌లో మెరిట్ సాధించి, ప్రొఫెసర్ అరుణ జ్యోతి బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆధ్వర్యంలో ఈ గవర్నెన్స్ చేంజింగ్ నేచర్ అఫ్ అడ్మినిస్ట్రేషన్ ఏ స్టడీ ఆఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి అండ్ మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అను అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించాను. ఈ పరిశోధనను ఎక్సర్నల్ బోర్డ్ మెంబర్స్ పూర్తిస్థాయిలో పరిశీలించి,ఆమోదించి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఈ పరిశోదన పూర్తి చేయడంలో నాకు సహకరించిన ప్రొఫెసర్ లింబాద్రి చైర్మన్ తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్, ప్రొఫెసర్ పార్థసారథి డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మిషన్,ప్రొఫెసర్ అమరేందర్ రెడ్డి ఫార్మర్ హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మిషన్, ప్రొఫెసర్ బాల బ్రహ్మచారి హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మిషన్, డాక్టర్ రజిత సింహారెడ్డి, ఫార్మర్ ప్రిన్సిపాల్ సూర్యలక్ష్మి డిగ్రీ కాలేజ్, డాక్టర్ మొయినుద్దీన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ, రెడ్యప్ప స్కూల్ అసిస్టెంట్ బొమ్మన్ పాడ్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



గ్రామాల అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే

నర్వ : గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్వ మండలంలోని యాంకి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న కొత్త గ్రామ పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసి మాట్లాడారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలన్న మహాత్ముడి కలలను సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం రాజీ లేకుండా నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, నాయకులు దండు అయ్యప్ప, గ్రామస్తులు వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి ఉత్సవాల్లో ..



నర్వ మండల కేంద్రంలోని వేణు గోపాల స్వామి దేవాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన కృష్ణాష్టమి ఉత్సవాల్లో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నిర్వహించిన ఉత్సవాలను, రథోత్సవాన్ని, పాలవుట్ల వేడుకలను తిలకించారు.అనంతరం ఆలయం వద్ద చిన్నారులచే నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను పరిశీలించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సోదరా భావంతో జరుపుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల నాయకులు దండు అయ్యన్న, డాక్టర్ బాబు, డాక్టర్ శంకర్, శివన్న తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి



ఊట్కూర్ : అనారోగ్యంతో మృతి చెందిన ఆశ కార్యకర్త రజిత కుటుంబానికి ఆదుకోవాలని ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రామరెడ్డి, రైతు సంఘం మండల కన్వీనర్ శివ గౌడ్ బాబులప్ప కలిసి వైద్యశాఖ డీఎంహెచ్ ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊట్కూర్ పరిధిలోని పెద్దపొర్ల గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త రజిత, గత వారం రోజులుగా విధులు నిర్వహిస్తున్న సందర్భంలోనే అనారోగ్యానికి గురై వైద్య సహాయం నిమిత్తం ఆసుపత్రులకు చూయించుకోడం జరిగిందని పేర్కొన్నారు. గురువారం ఆరోగ్య పరిస్థితి మరింత బాగా లేకపోవడంతో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రికి వెళ్లి అడ్మిట్ కావడం జరిగిందన్నారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం దాదాపు 12:30 గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు తెలిపారు. పేద దళిత కుటుంబానికి చెందిన రజితకు ఐదేళ్ల లోపు ముగ్గురు పిల్లలు, భర్త ఉన్నారు. పని భారం, ఒత్తిడీ కారణంగా అనారోగ్యానికి గురైనట్టుగా కూడా తెలుస్తోందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కరోనా ఇన్సూరెన్స్ స్కీం రూ.20 లక్షలు బాధిత కుటుంబానికి ఇవ్వాలని, అలాగే ముగ్గురు పిల్లల్ని గురుకుల స్థాయి పాఠశాలల్లో ప్రభుత్వమే చదివించే బాధ్యత తీసుకోవాలి డిమాండ్ చేశారు. తక్షణం అంత్యక్రియలకు రూ.50 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. భర్త అర్హతకు తగిన ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.

జిల్లా విద్యాధికారికి వినతి



నారాయణపేట టౌన్ : జిల్లా విద్యా శాఖధికారిగా అబ్దుల్‌ఘని పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భముగా శుక్రవారం పీఆర్టీయూ టీఎస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు పీ.నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా విద్యా అభివృద్ధికి తమ సహకారం ఎల్లపుడు ఉంటుందని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లు, బదిలీలలో ఎలాంటి ఇబ్బందిలు లేకుండా ఎప్పటికప్పుడు లిస్టులు వేస్తూ చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. డీఈవో పీఆర్టీయూటీఎస్‌కు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.లక్ష్మారెడ్డి, ఎంఈఓ లు వెంకటయ్య, గోపాల్ నాయక్, జిహెచ్ఎం ల సంఘము అధ్యక్షులు అనంతప్ప, సెక్టోరియాల్ అధికారులు, జీహెచ్ఎం లు రమేష్, రాజేశ్వర్, మండలం బా ధ్యులు రఘువీర్, జనార్ధన్, నరేష్, వై. నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో గరికపాటికి ఘన నివాళి

జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా ప్రజానాట్యమండలి కళాకారుల ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు గరికపాటి రాజా రావు 60వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కళాకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆశన్న మాట్లాడుతూ గరికపాటి రాజారావు సేవలు వెలకట్టలేనివాని అన్నారు. నాటి సమాజంలో దొరల పాలనకు వ్యతిరేకంగా భూమి నాటకంతో ప్రజలను చైతన్యపరచిన గొప్ప పోరాటాయోధుడు గరికపాటి రాజారావు అని అన్నారు. సమాజంలోని కళలు అంతరించి పోకుండా ప్రజానాట్యమండలిని స్థాపించి ఎన్నో సామాజిక రుగ్మతలను రూపుమాపుటకై ఎన్నో పాటలు రాసి ప్రజలను చైతన్యపరచిన గొప్ప మనిషి అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి మాట్లా డుతూ....గరికపాటి రాజారావు ప్రాంతం ఆంధ్రప్రదేశ్ అయినా కాని చదువుపరంగా సికింద్రాబాద్ లో చిన్నపాటి రూమ్ ను కిరాయి తీసుకొని చదువుకు న్నాడన్నారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ప్రజానాట్య మండలి స్థాపనకు ఆయన కృషి వెలకట్టలేని దన్నారు.నాటి నైజాం పాలనలో తెలంగాణ ప్రాంత స్వాతంత్ర్యం కై ప్రజా నాట్యా మండలి ద్వారా ప్రజలను చైతన్యం చేశారన్నారు. అదేవిధంగా చదువు రీత్యా మద్రాస్ డాక్టర్ కోర్సు చేస్తూనే విద్యార్థి సమస్యలపై పోరాడిన గొప్ప పోరాట యోధుడని అన్నారు. స్వంతంగా వీధి నాటకాలు రూపొం దిస్తూ... సినీ రంగంలో కూడా గొప్ప పేరు తెచ్చుకు న్నారని అన్నారు. విజయవాడలో పేద ప్రజలకు వైద్యం అందించాలని గొప్ప సంకల్పంతో ఉచితంగా వైద్యం అందిం చార న్నారు. కమ్యూనిస్టు భావజాలంతో వైద్యం కోసం ఇచ్చిన డబ్బులను సమాజ అభివృద్ధికే ఖర్చుపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయ కులు అంజనేయులు, దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్, ప్రజా నాట్యమండలి గౌరవ సలహాదారులు శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడు అలీ అక్బర్, కార్యదర్శి ఆశన్న, తిరు మలేష్,నర్సింహులు, ఈదన్న, తిమ్మప్పలు పాల్గొన్నారు.

కంఠస్థ పద్య పోటీలు

పెద్దకొత్తపల్లి : మండలంలోని కల్వకోల్ గ్రామంలో శుక్రవారం హైదరాబాద్ కు చెందిన చిమ్మపూడి ఫౌండేషన్ సాహిత్య సాంస్కృతిక,సేవా సంస్థ నాగర్ కర్నూలు జిల్లా కేంద్ర సంచాలకులు వేదార్థం మధుసూదన శర్మ ఆధ్వర్యంలో కల్వకోల్ పాఠశాలలోని విద్యార్థులకు పద్య కంఠస్థ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కొల్లాపూర్ ప్రాంతంలోని వివిధ పాఠశాలల్లో పద్య కంఠస్థ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థుల్లో తెలుగు భాష పట్ల మమకారాన్ని పెంచేందుకు, తెలుగు భాషా మాధుర్యాన్ని వారికి పంచేందుకు, ఆ భాష కొరకు కృషి చేసిన గిడుగు రామమూర్తి పంతులు జయంతి నుంచి కాళోజీ నారాయణరావు జయంతి వరకు ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. కొల్లాపూర్ పట్టణంలోని ఆర్.ఐ.డీ పాఠశాల, మోడల్ స్కూల్,కేజీబీవీ, స్కాలర్స్, వైష్ణవి, గ్రీన్ లాండ్, విద్యా విహార్, చింతలపల్లి, పెంట్లవెల్లి బాలుర, కల్వకోల్, చెన్నపురావుపల్లి తదితర పాఠశాలల్లో ఈ పద్య కంఠస్థ పోటీల్లో జూనియర్,సీనియర్ విభాగాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో విజేతలైన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కల్వకోలులో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.



చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ , సర్పంచ్

ఊట్కూర్ : పిల్లలకు పౌష్టికాహారంతో పాటు విద్య ఎంతో ముఖ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీత , సర్పంచ్ సావిత్రమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో పోషణ మాసం సందర్భంగా ప్రైమరీ స్కూల్లో భూషణ్ బీ. పఢాయి బీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ , సర్పంచ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనంజయ బస్వీష్ మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి , పాఠశాల ఉపాధ్యాయుల బృందం అనిత , మహేష్, విజయలక్ష్మి , అంగన్వాడీ టీచర్స్ , గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

